Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్యరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, కీళ్లనొప్పులు,పక్షవాతంతోపాటు అన్ని రకాల నొప్పులకు పసరూలికలతో వైద్యసేవలందును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్ మండలం మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

Published from mahabub nagar | సంపుటి :20 | సంచిక :57 | సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | గురువారం 16 మే 2024 | పేజీలు :12 | వెల రూ5 /-




## 550 కాంతి సంవత్సరాల దూరంలో త్రినక్షత్ర కూటమి..

**ఫోటో రిలీజ్ చేసిన నాసా**

**న్యూయార్క్ మే 16:** హబుల్ టెలిస్కోప్‌కు ఆకాశ అద్భుతం చిక్కింది. విరజిమ్ముతున్న నెబులా నుంచి త్రి నక్షత్ర కూటమి ఉద్భవించింది. ఆ హెచ్‌పీ టావ్రూ ఫ్యామిలీలో ఓ యువ నక్షత్రం కూడా ఉన్నట్లు నాసా పేర్కొన్నది. సుమారు 550 కాంతి సంవత్సరాల దూరంలో ఆ నక్షత్రం జన్మించినట్లు నాసా వెల్లడించింది. హెచ్‌పీ టావ్రూ నక్షత్ర కుటుంబంలో హెచ్‌పీ టావ్రూ, హెచ్‌పీ టావ్రూ జీ2, హెచ్‌పీ టావ్రూ జీ3 నక్షత్రాలు ఉన్నాయి. ఈ మూడింటిలో మిళమిళలాడుతున్న హెచ్‌పీ టావ్రూ చాలా చిన్న వయసున్న నక్షత్రం. సూర్యుడి తరహాలో ఉద్భవిస్తున్న ఈ నక్షత్రం వయసు 10 మిలియన్ల సంవత్సరాలు ఉంటుందని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మన సూర్యుడి సుమారు 4.6 బిలియన్ల ఏళ్ల క్రితం పుట్టిన విషయం తెలిసిందే.

### ఎమ్మెల్సీ కవిత పిటిషన్..

## ఈ నెల 24 కు వాయిదా

**న్యూఢిల్లీ, మే 16:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తనను సీబీఐ అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజు కవిత వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మే 24కు వాయిదా వేసింది.

### మరో సమరానికి

# పార్టీలు సిద్ధం

**హైదరాబాద్, మే 16 :**తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినా మరో ఎన్నికకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. అదే ఈ నెల చివరన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మూడు జిల్లాల నేతలతో మూడు పార్టీలు ముమ్మర కసరత్తు ప్రారంభించి.. పట్టభద్రుల స్థానంపై పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సమరం సమాప్తమైన ఎన్నికల మోడ్ మాత్రం పోలేదు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి చింతపండు నవీన్ మల్లన్న, బిఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బిజెపి తరపున ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు గట్టిగా చేస్తోంది. ఈ నెల 27 న ఎమ్మెల్సీ బై పోల్ జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రధాన పార్టీలు పని ప్రారంభించాయి.బిఆర్ఎస్?కు సిట్టింగ్ సీట్ కావడంతో ఎలాగైన తిరిగి దక్కించుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఖమ్మం వరంగల్ నల్గొండ్ జిల్లా నేతలతో సమావేశమై వ్యూహ రచన చేశారు. ప్రచార, సమన్వయ బాధ్యతలు కీలక నేతలకు



అప్పగించి పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు ప్లాన్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం పడకుండా.. లోక్ సభ ఎన్నికల ప్రచార జోష్ తో ఎమ్మెల్సీ ప్రచార వ్యూహాలను కేటీఆర్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 12 రోజుల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పట్టభద్రులతో సమావేశాల నిర్వహకు స్కెచ్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే ఊపుతో ఈ ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లా నేతలతో రివ్యూ చేశారు. ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో పాల్గొని గెలిపించే బాధ్యతను వారికి అప్పగించారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని నేతలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రచార వ్యూహాలను పక్కాగా అమలు చేసి విజయబావుటా ఎగురవేయాలని కాంగ్రెస్ స్కెచ్ వేసింది.మరోవైపు బిజెపి సైతం ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పూర్తిగా ఉప ఎన్నికపైనే ఫోకస్ చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఆర్గనేజేషనల్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ మూడు జిల్లాల నేతలు, రాష్ట్ర స్థాయినేతలతో ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జరుగుతున్న మూడు జిల్లాల అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రాష్ట్రనేతలను ఇన్ చార్జులుగా నియమించారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి ఎంతో పాజిటివ్ ట్రెండ్ వచ్చిందని.. గొప్ప ఫలితాలు రాబోతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. అదే పాజిటివిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మొత్తంగా మూడు పార్టీలు లోక్ సభ ఎన్నికల తర్వాత మూడు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక టార్గెట్ గా కార్యచరణలో బిజీ అయిపోయాయి. మరి పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

### తెలంగాణ వ్యాప్తంగా

## బీఆర్ఎస్ శ్రేణులు నిరసన

**హైదరాబాద్, మే 16:**తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కాయి. నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపాయి. అన్ని జిల్లాలో రోడ్లపై బైఠాయించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన గళాన్ని వినిపిస్తున్నాయి. రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కాయి. నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపాయి. అన్ని జిల్లాలో రోడ్లపై బైఠాయించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన గళాన్ని వినిపిస్తున్నాయి. రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రైతులు కూడా అక్కడక్కడా రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో, జిల్లా కేంద్రాల్లో నల్ల



బ్యాడ్జీలను ధరించి, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ర్యాలీ చేపట్టారు. అకాల వర్షం కారణంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకొచ్చిన ధాన్యం తడిసిపోయింది.. దీనికి కారణం అధికారులు కొనుగోలులో చేపట్టిన జాప్యమే అని చెబుతున్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుంటే ఊరుకునేదే లేదని పలు జిల్లాల్లో నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తారోకోలు నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### 'ఎక్కడికెళ్లినా ఒకటే మాట వినిపిస్తోంది..

## అదే ఫిర్ ఏక్ బార్.. 400 పార్'

**మోడీ గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం ఉంది.. అందుకు ఉదాహరణ సీఏఏ చట్టమే**

**విపక్ష కూటమి ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తోంది**

**70ఏళ్లుగా హిందువులు, ముస్లింలు అంటూ విభజించి రాజకీయం చేశారు**

**విపక్షాలపై ఫైర్ అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**



**అజాంఘర్ మే 16:**పేదల అభివృద్ధి కోసం రాత్రి పగలు కష్టపడుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మీ బాధలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నామని చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లో ప్రధాని మోడీ పర్యటిస్తున్నారు. అజాంఘర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'ఎక్కడికెళ్లినా ఒకటే మాట వినిపిస్తోంది.. అదే ఫిర్ ఏక్ బార్.. 400 పార్' అని చెప్పారు. దేశ ప్రజలంతా మోడీనే మళ్లీ ప్రధాని అంటున్నారని ఆయన చెప్పారు.మోడీ గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం ఉందని.. అందుకు, సీఏఏ చట్టమే ఉదాహరణ అని ప్రధాని చెప్పారు. సీఏఏ కింద భారత్ పౌరసత్వం ఇవ్వడం ప్రారంభమైందన్నారు. దేశంలో వీరంతా చాలా ఏళ్లుగా శరణార్థులుగా ఉన్నారని చెప్పారు. మోడీ వెళ్తే సీఏఏ కూడా వెళ్తుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. సీఏఏను ఎవరూ ఆపలేరన్నారు.విపక్ష కూటమి ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తోందని మోడీ విమర్శించారు. ఇండియా కూటమి పేదల రిజర్వేషన్లను ముస్లింలకు కేటాయిస్తామంటున్నారని.. మైనార్టీలకు బడ్జెట్ లో 50శాతం ఖర్చు చేస్తామంటున్నారని మండిపడ్డారు. 70ఏళ్లుగా హిందువులు, ముస్లింలు అంటూ విభజించి రాజకీయం చేశారని విపక్షాలపై ఫైర్ అయ్యారు. దేశమంతా ఇప్పుడు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవంపై కూడా ఇండియా కూటమి విపక్షాలు విషం చిమ్మిందని చెప్పారు. ప్రజలంతా బీజేపీ, ఎన్డీఏ కూటమితోనే ఉన్నారని.. మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోడీ చెప్పారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..

**హెచ్చరించిన ఐఎండీ**




తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. గురువారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురస్తాయని పేర్కొంది రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. ఉరుములు, మెరుపులతో వానలు పడుతాయని తెలిపింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్లలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 18 నుంచి 20 వరకు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, సూర్యాపేటతోపాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

## కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరులో ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు

**మా తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను ఆహ్వానిస్తాము**

**మధ్యంతర బెయిల్‌పై సుప్రీం స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ మే 16:** సార్వత్రిక ఎన్నికల కోసం ప్రచారం చేసేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంలో తాము ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. తీర్పుకు సంబంధించి విమర్శనాత్మక విశ్లేషణను ఆహ్వానిస్తామని కూడా సుప్రీంకోర్టు తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌కు సంబంధించి కొందరు చేసిన ప్రకటనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వాద ప్రతివాదనలు చేయడానికి ప్రయత్నించగా వాటిని పరిగణనలోకి తీసుకోవడానికి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది.ఎవరికి ఎటువంటి ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు. మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి



గల న్యాయపరమైన కారణాలను మా ఉత్తర్వులో పొందుపరిచాము. మా తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను ఆహ్వానిస్తాము అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈడీ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎన్నికల ప్రచారం సందర్భంగా కేజ్రీవాల్ చేస్తున్న వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. ఆప్‌కు ఓటేస్తే తాను జూన్ 2న మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనవసరం లేదని కేజ్రీవాల్ చేస్తున్న ప్రసంగాలను ఆయన ప్రస్తావించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ'%రి% అది ఆయన(కేజ్రీవాల్) ఊహ..దానిపై మేమేమీ చెప్పలేము అని ధర్మాసనం తెలిపింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడం అసాధారణమంటూ ఒక సీనియర్ కేంద్ర మంత్రి(అమిత్ షా) చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ప్రస్తావించారు. తన అరెస్టుపై కేజ్రీవాల్ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

# సంపాదకీయం

## సత్యాన్వేషణలో రాహుల్ గాంధీ!

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకై ఎంతో శ్రమించినప్పటికి ఫలితాలు ఆ పార్టీకి అనుకూలంగా రాకపోవడంపై అధ్యయనం చేసిన రాహుల్ గాంధీకి బలమైన సైద్ధాంతిక భూమిక అవసరమన్న విషయం బోధపడింది. అందుకే అప్పటి నుండి అంబేద్కర్ ఇజం, మార్క్సిజం, బుద్దిజంపై అవగాహన పెంచుకున్నారు. ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వాటిని ప్రజల్లో ఆచరణలో పెట్టడం ప్రారంభించాడు. అందులో భాగమే భారత్ జోడో యాత్ర. ఈ ఎన్నికల కోసం రాహుల్ గాంధీ.. ప్రగతిశీల, సామ్యవాద, సిద్ధాంతాల భూమికతో పార్టీని నిర్మాణం చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళ్లారు. బీజేపీ హిందుత్వ సిద్ధాంతానికి దేశీయ కోణంలో విరుగుడు కనిపెట్టే పనిలో రాహుల్ గాంధీ రహస్య విప్లవ నిర్మాణానికై అన్వేషణ మొదలు పెట్టాడు. ఈ అన్వేషణ విజయాన్ని ముద్దాడే రోజు ఈ దేశం నూతన రాజకీయ అధ్యాయంలోకి అడుగుపెడుతుంది. ఒక సిద్ధాంతాన్ని నమ్ముకొని నిలబడటం ఆచరిం చడం, నిర్మాణం చేయడం అనేది మామూలు విషయం కాదు. భారత సమాజంలో భావ జాల ధార అనేది ప్రజలని ప్రభావితం చేసే ప్రధానమైన అంశం. ఇప్పటి ఆధునిక కాలమే కాదు అనాది కాలం నుండి అనేక తర్కాల మధ్య ఘర్షణ, చర్చ అనేది చూస్తూనే ఉన్నాం. సనాతన, బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, గాణపత్య, శాక్తేయ, ఇలా శాకోపశాకలుగా అనేక భావజాల జీవదారాలు ఈ నేలను సుసంపన్నం చేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఆధునిక నాగరిక సమాజంలో అనేక రాజకీయ పార్టీలు తన విచారధారను ప్రజల ముందు ఉంచుతున్నాయి. దేశ స్వాతంత్ర అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా దేశభక్తి, ప్రగతిశీల లౌకిక వాదాన్ని తన సిద్ధాంతాలుగా ప్రజల ముందు పెట్టింది. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా వామపక్ష వాదం బలంగా ఉండటం. అనేక దేశాలు కమ్యూనిజాన్ని ఆశ్రయించడం.. చైనా, రష్యా, యూరప్ అంత వామపక్ష భావజాలంలోకి వెళ్లడంతో సహజంగానే ఆ ప్రభావం భారత్ పైన పడింది. కానీ మనదేశంలో గాంధీ ఇజం బలమైన ప్రభావం చూపడంతో ఇక్కడ వామపక్ష ప్రభావం నిర్ణయాత్మక శక్తిగా ఎదగలేక పోయింది. నెహ్రూ, గాంధీ ఇజానికి తోడు నెహ్రూ ఆధునిక భావజాలం, ప్రగతిశీల సోషలిస్టు భావజాలం దేశ ప్రజలను ఆకట్టుకుంది. గాంధీ దేశీయ ఆలోచన పండిట్ నెహ్రూ అంతర్జాతీయ సోషలిస్టు భావజాలం కలగలిపి భారత పునర్నిర్మాణానికి దోహదపడింది. మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా లాంటి వారు గాంధీ మార్గాన్ని అనుసరించడంతో గాంధేయవాదం అంతర్జాతీయం అయ్యింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నిరసిస్తూ మతపరమైన ఏకీకరణ కోసం సాంస్కృతిక పరమైన సంస్థగా ఏర్పడిన 'ఆర్ఎస్ఎస్' అనతికాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించింది. దీనికి అనుబందంగా ఏబీవీపీ, వీహెచ్‌పీ, హిందువాహిని, విద్య, సేవ భారతి లాంటి సంస్థలు వివిధ విభాగాలపై పట్టు సాధించాయి. సంఘ్ మద్దతుదారుల కలయికతో ఆవిర్భవించిన జన సంఘ్ నుండి అనతి కాలంలోనే భారతీయ జనతాపార్టీగా ఆవిర్భవించడం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్తిస్థాయి రాజకీయ విభాగంగా మారి దేశ శక్తి, హిందూత్వ ఎజెండాగా నూతన రాజకీయ సిద్ధాంతాన్ని భారత ప్రజల ముందు ఉంచారు. ఇలా బీజేపీ రాకతో రైట్ వింగ్, లెఫ్ట్ వింగ్‌ల మధ్య భావజాల ఘర్షణ మొదలైయ్యింది. అయితే ప్రస్తుతం దేశంలో మునుపు ఎన్నడూ లేని సైద్ధాంతిక ఘర్షణ భారత రాజకీయాల్లో నేడు ప్రధాన చర్చగా సాగుతున్నది. నిజానికి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఆస్కారం లేకుండా రాజకీయాలు చేయడంతో బీజేపీ బలమైన భావజాలాన్ని ప్రజల్లో ప్రచారం చేసుకుంది. బీజేపీ హిందుత్వ వాదాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ కొంతమేర నిర్లక్ష్యం చేయడంతో బీజేపీది సైద్ధాంతికంగా పైచేయి సాధించి కాంగ్రెస్ వరుస ఓటములను చవిచూసింది. ప్రతి ఎన్నికల కోసం రాహుల్ గాంధీ ఎంతగా శ్రమించినప్పటికి ఫలితాలు మాత్రం ఓటమి అంచుకే చేరుకునివి. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సంక్షోభంలో జారుకోవడం సీనియర్ నేతలంతా దూరం కావడంతో ఆ పార్టీ చతికిలపడింది. అందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర ద్వారా దేశంలోని ప్రగతిశీల, సామ్యవాద, సిద్ధాంతాల భూమికతో పార్టీని నిర్మాణం చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళ్లారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ యోగేందర్ యాదవ్, ప్రశాంత్ భూషణ్, ప్రొ.హరగోపాల్, ప్రొ. కంచ ఐలయ్య, ప్రొ.కోదండరాం లాంటి మేధావులతో పాటు ప్రముఖ జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగుతుండటంతో కాంగ్రెస్ మెరుగుపడుతున్న పరిస్థితి మొదలైనది. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ లాంటి రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని తెచ్చుకోగలిగింది. బీజేపీ హిందుత్వ సిద్ధాంతానికి విరుగుడు కనిపెట్టే పనిలో రాహుల్ గాంధీ రహస్య విప్లవ నిర్మాణానికై అన్వేషణ మొదలు పెట్టాడు. ఇది విజయాన్ని ముద్దాడే రోజు ఈ దేశం, నూతన రాజకీయ అధ్యాయంలోకి అడుగుపెడుతుంది. కాంగ్రెస్‌కి పూర్తిస్థాయి అధికారం కైవసం అవుతుంది. దేశ రాజకీయాల్లో భారి అవమానాలు మోసినా, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన రాహుల్ గాంధీ గొప్ప తత్వవేత్తగా కనిపించే రోజులు సమీపంలో ఉన్నాయి. దేశ రాజకీయాలలో జరుగుతున్న సైద్ధాంతిక పోరులో ఎవరు విజయతీరాలకు చేరుతారో.. బిన్నత్వంలో ఏకత్వం ద్వారా యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా ఉన్న భారతదేశం భిన్న సిద్ధాంతాల ఘర్షణలో ఎవరిది పై చేయి అవుతుందో కాలానికి వదిలేద్దాం.

# ఆ 8 నియోజకవర్గాలపై అందరి దృష్టి

**లక్నో, మే 16:** ఆ రాష్ట్రం దేశానికి అనేక మంది ప్రధాన మంత్రులను అందజేసింది. అసలు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ముందు ఆ రాష్ట్రంలో గెలవాలి అంటారు. అదే ఉత్తర్ ప్రదేశ్. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అతిపెద్ద రాష్ట్రంలో పెద్ద ప్రాంతీయ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలు ఈ రాష్ట్రం నుంచే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అందుకే వారు పోటీ చేసే నియోజకవర్గాలు దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు, ఆసక్తికి కారణమయ్యాయి. మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్‌లో ముఖ్యనేతలు పోటీ చేస్తున్న ఆ 8 నియోజకవర్గాలపై ఓ ఫోకస్.

**వారణాసి..**

భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న నియోజకవర్గం వారణాసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగానే కాదు, భూమ్మీద వేల ఏళ్లుగా మనుగడలో ఉన్న చారిత్రక నగరంగానూ వారణాసి ప్రసిద్ధిగాంచింది. 2014లో మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లోని వడోదర లోక్‌సభ నియోజకవర్గంతో పాటు వ్యూహాత్మకంగా వారణాసిలోనూ పోటీ చేశారు. ఈ చర్య ఉత్తర్‌ప్రదేశ్‌లో అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడింది. 2019లో మరోసారి పోటీ చేసి గెలుపొందగా, ఇప్పుడు మూడోసారి మోదీ మళ్లీ పోటీ చేస్తున్నారు. జూన్ 1న చివరి విడతలో భాగంగా పోలింగ్ జరుపుకోనున్న ఈ నియోజకవర్గంలో మోదీని మరింత భారీ మెజారిటీతో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. మోదీని ఓడించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జట్టుకట్టిన విపక్షాలు.. ఈ నియోజకవర్గంలోనూ ఐక్య పోరాటం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌ను గెలిపించడం కోసం ఆ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్‌వాదీ కూడా శ్రమిస్తోంది. అజయ్ రాయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్న విషయం గమనార్హం. "అబ్‌కీ బార్ దస్ లాఖ్ పార్" అంటూ మొత్తం 10 లక్షల ఓట్లు దాటి మోదీకి పోలయ్యేలా రాజకీయ నినాదంతో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తద్వారా 7 లక్షలకు పైగా మెజారిటీ సాధించవచ్చన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది. 1991 నుంచి ఈ స్థానంలో బీజేపీయే గెలుపొందుతూ వస్తున్నప్పటికీ 2004లో మాత్రం ఓటమిపాలైంది. మోదీ హయంలో కాశీలో జరిగిన అభివృద్ధి, కాశీ విశ్వనాథ్ కారిడార్ ఏర్పాటు, నగరంలో మౌలిక వసతులు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణతో పాటు నగరంలో ఎక్కడికక్కడ వంతెనల నిర్మాణం గురించి కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఆస్పత్రి, క్రికెట్ స్టేడియం, నగరంలో అమలు చేస్తున్న పరిశుభ్రత వంటివి కూడా కలిసొచ్చే అంశాలు. కొన్ని దశాబ్దాలుగా ఈ నగరాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ యాత్రికులు నగరంలో చోటుచేసుకుంటున్న మార్పులు, జరుగుతున్న అభివృద్ధి, పెరిగిన మౌలిక వసతులను ప్రత్యక్షంగా గమనిస్తున్నారు.

**అమేథీ..**

కాంగ్రెస్ యువరాజుగా పేరొందిన రాహుల్ గాంధీ గత 2 దశాబ్దాలుగా పోటీ చేస్తూ వచ్చిన నియోజకవర్గమే అమేథీ. రాయ్‌బరేలికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గంలో ఆయన 2004 నుంచి పోటీ చేస్తూ వరుసగా 3 పర్యాయాలు గెలుపొందారు. అయితే 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఆయన ఓడిపోయి పరాభవాన్ని ఎదుర్కొన్నారు. అయితే ఆయన కేరళలోని వాయనాడ్ స్థానం నుంచి కూడా పోటీ చేయడం, అక్కణ్నుంచి గెలుపొందడంతో కొంత ఊరట లభించింది. ఈసారి అమేథీలో రాహుల్ గాంధీ మరోసారి పోటీ చేస్తారా లేదా అన్న ఉత్కంఠ నిన్నమొన్నటి వరకు నెలకొంది. చివరకు అమేథీ నుంచి తప్పుకుని, కిశోరీలాల్ శర్మకు చోటిచ్చారు. నాలుగు దశాబ్దాల తర్వాత గాంధీ-నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి కాంగ్రెస్ తరఫున తొలిసారిగా పోటీ చేస్తున్నారు. రాహుల్ గాంధీ తనను 2019లో గెలిపించిన వాయనాడ్‌తో పాటు తన తల్లి సోనియా గాంధీ వదిలిపెట్టిన రాయ్‌బరేలి నుంచి కూడా బరిలోకి దిగారు. ప్రధాన మంత్రులను అందిస్తూ, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రంలో రాహుల్ గాంధీ పోటీకి విముఖత వ్యక్తం చేసినప్పటికీ.. పార్టీలో ఇతర సీనియర్ నేతల ఒత్తిడి, మిత్రపక్షాల ఒత్తిడితో సేఫ్ సీటుగా పరిగణిస్తున్న రాయ్‌బరేలిని ఆయన ఎంచుకున్నారు. నిజానికి రాహుల్ గాంధీతో పాటు ఆయన సోదరి ప్రియాంక వాద్రా కూడా పోటీ చేయాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేశాయి. తల్లి వదిలిపెట్టిన రాయ్‌బరేలి నుంచి ప్రియాంక, తన పాత స్థానం అమేథీ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తారని ఊహాగానాలు కూడా చెలరేగాయి. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. తమ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన కిశోరీలాల్ శర్మ (కేఎల్ శర్మ)ను అమేథీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. జన్మతః పంజాబీ అయిన కేఎల్ శర్మ.. రాహుల్ గాంధీ జాతీయ రాజకీయాల్లో బిజీగా ఉన్న సమయంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి ప్రతినిధిగా పనిచేశారు. అలా నియోజకవర్గ ప్రజలతో 2 దశాబ్దాల అనుబంధం ఆయనకు ఉంది. అది కలిసొచ్చి స్మృతి ఇరానీని ఓడిస్తుందా లేక రాహుల్ గాంధీకి జరిగిన పరాభవమే ఆయన కూడా ఎదుర్కోవాల్సి వస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

**రాయ్ బరేలి..**

దేశంలోని హై-ప్రొఫైల్ నియోజకవర్గాల్లో రాయ్ బరేలి ఒకటి. యూపీఏ చైర్‌పర్సన్‌గా ప్రధాని కార్యాలయాన్ని సైతం తన గుప్పిట్లో పెట్టుకుని చక్రం తిప్పిన సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమే రాయ్ బరేలి. వయోభారం దృష్ట్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై, ఆమె రాజస్థాన్ నుంచి పెద్దల సభ రాజ్యసభకు ఎన్నికయ్యారు. అందుకే ఈసారి రాయ్‌బరేలి నుంచి ఎవరు పోటీ చేస్తారా అన్న ఉత్కంఠ నెలకొనగా.. గాంధీ-నెహ్రూ కుటుంబ కంచుకోటగా పేరొందిన ఈ స్థానం నుంచి రాహుల్ గాంధీనే అభ్యర్థిగా ప్రకటిస్తూ ఏఐసీసీ ఉత్కంఠకు తెరదించింది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీన ఆయన తన నామినేషన్ పత్రాలను అందజేశారు. 2019లో సోనియా గాంధీపై పోటీ చేసి, గట్టి పోటీనిచ్చిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దినేశ్ ప్రతాప్‌కే ఈసారి కూడా టికెట్ లభించింది. అమేథీలో 2019లో రాహుల్ గాంధీని స్మృతి ఇరానీ ఓడించినట్టుగా ఈసారి తాను రాయ్‌బరేలీలో ఓడించి సరికొత్త రికార్డు సృష్టించాలని దినేశ్ ప్రయత్నిస్తున్నారు. అమేథీలో సాధ్యపడిన విజయం ఇక్కడెందుకు సాధ్యపడదు అన్న ఆత్మవిశ్వాసంతో ఆయన వడివడిగా ముందుకు సాగుతున్నారు. అయితే తన సోదరుడి విజయం కోసం ప్రియాంక వాద్రా ఈ నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టి ప్రచారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

**లఖ్‌నవూ..**

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లఖ్‌నవూ సైతం దేశంలోని హై-ప్రొఫైల్ నియోజకవర్గాల్లో ఒకటి. ప్రస్తుతం కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం సుదీర్ఘకాలంగా బీజేపీకి కంచుకోటగా మారింది. 1991 నుంచి వరుసగా బీజేపీయే ఇక్కడ గెలుపొందుతూ వస్తోంది. 1991, 1996, 1998, 1999, 2004 ఎన్నికల్లో బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి వరుసగా గెలుపొందుతూ వచ్చారు. అలా దేశానికి ప్రధానిని అందించిన నియోజకవర్గాల్లో ఒకటిగా నిలిచిన ఈ స్థానంలో 2014, 2019 ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన రాజ్‌నాథ్ సింగ్, మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్నారు. ప్రస్తుతానికి దేశవ్యాప్త ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ బిజీగా ఉన్న నేపథ్యంలో ఆయన బృందం స్థానికంగా విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలో ఉండడం, లఖ్‌నవూ నగరాభివృద్ధిలో రాజ్‌నాథ్ సింగ్ కీలక పాత్ర పోషించడం బీజేపీకి కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. ఆయనపై సమాజ్‌వాదీ పార్టీ నుంచి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు. 2014 కంటే 2019లో మెజారిటీని మరింత పెంచుకున్న రాజ్‌నాథ్ సింగ్ ఈ ఎన్నికల్లో ఎంత మెజారిటీ సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

**కన్నౌజ్..**

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గం కూడా దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. మే 13న జరగనున్న నాలుగవ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరిగాయి. తొలుత ఈ నియోజకవర్గం నుంచి ములాయం పరివారానికి చెందిన తేజ్ ప్రతాప్ యాదవ్ పేరును అభ్యర్థిగా ప్రకటించారు. అయితే నామినేషన్ల దాఖలుకు తేదీ సమీపించిన తర్వాత అకస్మాత్తుగా అఖిలేశ్ తెరపైకి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ ఇక్కడ సుబ్రతా పాఠక్‌ను అభ్యర్థిగా బరిలోకి దించింది. సుబ్రతా పాఠక్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేశ్ సతీమణి డింపుల్ యాదవ్‌ను 12,353 ఓట్ల స్వల్ప తేడాతో ఓడించగలిగారు. ఇప్పుడు అఖిలేశ్ స్వయంగా రంగంలోకి దిగడంతో పోటీ ఆసక్తికరంగా మారింది.

**మైన్‌పురి..**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మైన్‌పురి లోక్‌సభ స్థానం యావద్దేశం దృష్టిని ఆకర్షించడానికి కారణం ఒక్కటే.. అది సమాజ్‌వాదీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ రెండున్నర దశాబ్దాలకు పైగా ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఇప్పుడు ఆయన కోడలు డింపుల్ యాదవ్ పోటీ చేస్తుండడమే. మే 7న జరగనున్న 3వ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గం ఉంది. గత 26 ఏళ్లుగా యాదవ్ పరివార్ (ములాయం సింగ్ యాదవ్ కుటుంబం) ఇక్కడ అధికారంలో ఉంది. 2022లో ములాయం మరణించిన తర్వాత ఆ స్థానానికి జరిగిన ఉప-ఎన్నికల్లో ములాయం కోడలు (అఖిలేశ్ యాదవ్ సతీమణి) డింపుల్ యాదవ్ పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమె మరోసారి పోటీ చేస్తున్నారు. ఆమెకు ప్రత్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుంచి జైవీర్ సింగ్ బరిలో నిలిచారు. ఆయన ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మైన్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

**సుల్తాన్‌పూర్..**

గాంధీ-నెహ్రూ కుటుంబంలో మనేకా గాంధీ పోటీ చేస్తుండడంతో సుల్తాన్‌పూర్ నియోజకవర్గం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. సోనియా గాంధీకి తోడికోడలైన మనేకా గాంధీ మోదీ సర్కారులో కేంద్ర మంత్రిగానూ పనిచేసిన విషయం తెలిసిందే. 2014లో పీలీభీత్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందిన మనేకా గాంధీ, 2019లో సుల్తాన్‌పూర్‌కు మారారు. అప్పటి వరకు ఈ నియోజకవర్గ ఎంపీగా ఉన్న మనేకా కుమారుడు వరుణ్ గాంధీ, పీలీభీత్ నుంచి 2019లో ఎన్నికయ్యారు. అంటే తల్లీకొడుకులు తమ నియోజకవర్గాలను మార్చుకున్నారు. కానీ వరుణ్ గాంధీ వ్యవహారశైలి, సొంతపార్టీ అగ్రనాయకత్వంపై చేసిన విమర్శల కారణంగా బీజేపీ అధిష్టానం ఈసారి ఆయనకు టికెట్ నిరాకరించింది. ఈ పరిస్థితుల్లో సుల్తాన్‌పూర్‌లో మరోసారి పోటీ చేస్తున్న మనేకా గాంధీపై సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాంభువల్ నిషాద్, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఉదయ్ రాజ్ వర్మ పోటీ చేస్తున్నారు.

**గోరఖ్‌పూర్..**

ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గం కూడా దేశవ్యాప్తంగా ఉన్న హై-ప్రొఫైల్ నియోజకవర్గాల్లో ఒకటి. జూన్ 1న జరగనున్న చివరి విడత పోలింగ్‌లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ఆయన ఈ స్థానం నుంచి వరుసగా 5 పర్యాయాలు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఈ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నది భోజ్‌పురి సూపర్‌స్టార్ రవి కిషన్. తెలుగువారికి "రేసు గుర్రం" సినిమాలో విలన్ క్యారెక్టర్ మద్దాలి శివారెడ్డిగా సుపరిచితుడు. ఆయనపై పోటీగా సమాజ్‌వాదీ పార్టీ కాజల్ నిషాద్‌ను బరిలోకి దించింది.

# షరతులు లేని బోనస్ రైతులకు ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే దాసరి



**పెద్దపల్లి ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని ప్రకటించిన సీఎంరేవంత్ రెడ్డి ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 ఇప్పటి వరకు అమలు చేయలేదని, అన్ని అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలు ,రైతులు వెంటే ఉంటదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు పొన్నమనేని బాలాజీ రావు, నూనెటి సంపత్, తానిపర్తి స్రవంతి మోహన్ రావు,మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ , జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్, పట్టణాధ్యక్షులు ఉప్పురాజ్ కుమార్, పాక్స్ ఛైర్మెన్ లు ,వైస్ ఎంపీపీ లు,గౌరవ కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాటారం మండలం లో కలెక్టర్ పర్యటన..



**జయశంకర్ భూపాలపల్లి:** పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళ సంఘ సభ్యులు కొడుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మండలంలోని మొత్తం 49 మండల పాఠశాలలకు గాను 901 మంది బాలురు, 988 మంది బాలికలతో కలిపి మొత్తం 1889 విద్యార్థులకు 3,878 యూనిఫామ్ లు తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్య సబ్యులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి యూనిఫాంల తయారీ జూన్ 10 వ తేదీలోగా అందించాలని, జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్10 వ తేదీ లోపు బాల, బాలికలకు యూనిఫామ్ లను అందించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన సమాఖ్య మహిళ సభ్యులు విద్యార్థుల కొలతల ఆధారంగా యూనిఫాంలను కుట్టాలని అన్నారు. యునిఫామ్ తయారీలో నాణ్యమైన మెటీరియల్ వినియోగించాలని సూచించారు. యూనిఫామ్ ధరించిన పిల్లలు నూతన ఉత్సాహంతో, తేజరిల్లేలా అంత ఖచ్చితంగా విద్యార్థులకు దిద్దినట్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొలతలు 5 గురు చొప్పున భిన్నమైన సైజ్ కొలతలు బేరుజు చేసుకొని మరి బిగుతుగా కాకుండా వదులుగా ఉండే విధంగా యూనిఫామ్ లను కుట్టాలని సమాఖ్య సభ్యులకు కలెక్టర్ సూచించారు.

# యాదాద్రి ప్రాజెక్టు ట్రైల్ రన్

**నల్గొండ, మే16:**యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్?లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్?లో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్?కు అనుసంధానం చేయనున్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %పూూ% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్?లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది.యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి.



దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్?కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్?లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలర్లలో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు.

# 18న కేబినెట్ భేటీ



**హైదరాబాద్, మే 16:**జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలుకొని ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలపై నివేదిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.షెడ్యూలు 9, షెడ్యూలు 10 లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేండ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్ లో ఉన్న అంశాలు, ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు.

**ఈనెల 18న కేబినెట్ భేటీ**

ఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి కేంద్రీకరించారు.

# వారంలో నైరుతి వానలు

**హైదరాబాద్, మే 16:**మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది జూన్ కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 31నే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వెల్లడించింది..మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. ఈనెల 31నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోయారు. వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ, ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చిరుజల్లులు కురిపించడంతో ఆశగా పంటలు వేసి ఆకాశం వైపు ఎదురుచూడటమే పనైపోయింది.



వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతులు ఆ పంటలను దున్ని మళ్లీ నాటుకోవాల్సి వచ్చింది. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు.ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అదునులోనే పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గతేడాది మిగిల్చిన పంట నష్టాలను సైతం ఈసారి పూడ్చుకోవాలని వరుణ దేవుడిని వేడుకుంటున్నారు..

# ఈడీకి సుప్రీం కోర్టు షాక్



**న్యూఢిల్లీ, మే 16:**ఈడీకి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 19 కింద ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), దాని అధికారులు నిందితుడిని అరెస్టు చేయలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. అటువంటి నిందితుడిని కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరుకుంటే, వారు ప్రత్యేక కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. "సెక్షన్ 44 కింద ఫిర్యాదు ఆధారంగా సెక్షన్ 4 ప్రకారం శిక్షార్హమైన నేరం గురించి కాగ్నిజెన్స్ తీసుకున్న తర్వాత, ఈడీ.. దాని అధికారులు ఫిర్యాదులో నిందితుడిగా చూపిన వ్యక్తిని అరెస్టు చేయడానికి సెక్షన్ 19 కింద అధికారాలను ఉపయోగించలేరు. ఒకవేళ ఈడీ అదే నేరానికి సంబంధించిన తదుపరి విచారణ కోసం సమన్ల సేవ తర్వాత హాజరయ్యే నిందితుడి కస్టడీని కోరుతుంది, నిందితుడిని విచారించిన తర్వాత ప్రత్యేక కోర్టుకు దరఖాస్తు చేయడం ద్వారా నిందితుడి కస్టడీని కోరవలసి ఉంటుంది క్లుప్త కారణాలను నమోదు చేసిన తర్వాత, సెక్షన్ 19 కింద నిందితుడిని ఎన్నడూ అరెస్టు చేయనప్పటికీ కస్టడీకి సంబంధించిన విచారణ అవసరమని కోర్టు సంతృప్తి చెందితేనే కస్టడీకి అనుమతి ఇవ్వవచ్చు" అని న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా మరియు ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.అదే నేరానికి సంబంధించి ఈడీ తదుపరి దర్యాప్తు చేయాలనుకుంటే, సెక్షన్ 19 అవసరాలు నెరవేరినట్లయితే, ఇప్పటికే దాఖలు చేసిన ఫిర్యాదులో నిందితుడిగా చూపబడని వ్యక్తిని అరెస్టు చేయవచ్చని కూడా బెంచ్ పేర్కొంది.ఫిర్యాదు దాఖలు చేసే వరకు నిందితుడిని %జుణ% అరెస్టు చేయకపోతే, ప్రత్యేక కోర్టు, ఫిర్యాదును పరిగణలోకి తీసుకుంటే, సాధారణ నియమం ప్రకారం, కోర్టు తప్పనిసరిగా నిందితులకు సమన్లు జారీ చేయాలి మరియు వారెంట్ కాదు. నిందితుడు బెయిల్‌పై ఉన్నప్పటికీ తప్పనిసరిగా సమన్లు జారీ చేయాలి. సమన్ల మేరకు నిందితుడిని ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచినట్లయితే, అతడు కస్టడీలో ఉన్నట్లు భావించలేము. కాబట్టి నిందితులు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. అయితే, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 88 ప్రకారం బాండ్లను సమర్పించాల్సిందిగా నిందితులను ప్రత్యేక కోర్టు ఆదేశించవచ్చు." అని సుప్రీం కోర్టు పేర్కొంది.

# బీజేపీలో జోష్ నింపిన పార్లమెంట్ ఎన్నికలు

**-పెద్దపల్లి సీటు పక్కా బీజేపీదే అంటున్న సర్వేలు**
**-బీజేపీకి కలిసి వచ్చిన ఓటు క్రాసింగ్**
**-గ్రామాల్లో వెలిగిన మోడీ చరిష్మా**
**-మోడీకి కానుకగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానం**
**-బీజేపీ గెలిస్తే ఢిల్లీ దాకా మారు మ్రోగనున్న పెద్దపల్లి కీర్తి**

పెద్దపల్లి ప్రతినిధి: పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు ఈసారి బీజేపీ పార్టీలో జోష్ పెంచిందనే చెప్పాలి. ఇందులో ప్రధానంగా పెద్దపల్లిలో జరిగిన ఎన్నికలు మరి మరి విశేషంగా చెప్పవచ్చు. ఈసారి జరుగుతున్న ఎన్నికలు ఒకవైపు హిందుత్వవాదం పేరుతో మరోవైపు లౌకికవాదం పేరుతో జోరుగా ప్రచారాలు సాగిస్తున్నాయి ఆయా పార్టీల నాయకులు. ఇక అసలు విషయానికి వస్తే పెద్దపెల్లి పార్లమెంటు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి ఎన్నికలు జరిగాయి. ఓటింగ్ శాతం తీసుకుంటే వందకు 60 మంది ఓటు వేసినా ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సిన విశేషమేంటంటే మూడోతరం నాయకుడైన గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం. 24 ఏళ్ల యువకుడు ఇద్దరు ఉద్దండులు, గుర్తింపు ఉన్న పార్టీలతో తలపడ్డారు. ఇటు టీఆర్ ఎస్ నుండి కాకలు తీరిన ఉద్యమ బిడ్డ, మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, మరో వైపు బీజేపీ బ్రాండ్, మోడీ చరిష్మా తో మరో సారి తన అదృష్టం పరీక్షించు కుంటున్న గోమాస శ్రీనివాస్. వీరిలో ఎవరికి వారే పలు ప్రత్యేకతలు ఉన్నా, ముఖ్యంగా ఇక్కడ చర్చించు కోవాల్సింది పార్టీల గురించే.



ఇద్దరూ సీనియర్ నాయకుల మధ్యలో ఒక యువ నాయకత్వం గెలుపు ఓటమిలో నిర్ణయించే ఓటర్ల మధ్యలో నిలబడి ఓటు వేసిన గెలుపు కోసం వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా మతతత్వ బీజేపీ పార్టీ అంటూ ప్రచారం చేస్తే, బీజేపీ మాత్రం అభివృద్ధి మీదనే ప్రచారం దృష్టి సారించింది. ఇక సోషల్ మీడియా మాత్రం అన్ని మసాలలతో ఘాటుగా ప్రచారం చేసిందనే చెప్పాలి. ఇక మోడీని చూసే ఓటు వేయాలని చేసిన ప్రచారం కూడా గ్రామాల్లో సైతం బలంగా నాటుకు పోయింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రస్తుతం పెద్దపల్లిలో బీజేపీలో వర్గ పోరు కనిపించినా అది ఈసారి ఓటర్లను ప్రభావితం చేయలేక పోయింది. పెద్దపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమే అనే స్థాయిలో ప్రచారం జోరుగా సాగింది. అలాగే ప్రాంతీయ పార్టీ అయిన టీఆర్ ఎస్ కు బలం ఉన్నా, కేంద్రంలో ఏమి చేస్తుందనే భావన స్థానిక ఓటర్లలో కనిపించింది. యువకులు గ్రామీణ ప్రాంతం ప్రజలు కొంత వరకు బీజేపీకి ఓటు వేశారు. దీనికి తోడుగా శ్రీరామ అక్షింతల సెంటిమెంట్, హిందూ త్వ వాదన కూడా ప్రజల్లోకి చొచ్చుకు పోయింది. దీంతో కాంగ్రెస్, టీఆర్ ఎస్ అనే పార్టీలతో సంబంధం లేకుండా ఏక పక్ష తీర్పు ఇవ్వనున్నట్లు ఓటింగ్ సరళిని చూస్తే అర్థమవుతుంది. 17 లోక సభ ఎన్నికలు ఒక ఎత్తు అయితే ఈ ఎన్నికలు మరో ఎత్తుగా నిలిచాయి. గత లోక్ సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తరుపున గోమాస శ్రీనివాస్ ప్రభావం చూపించినా, టీఆర్ ఎస్ సెంటిమెంట్ ముందు ఓటమి ముంగిట నిలిచారు. కానీ ఇప్పటి పరిస్థితులు మరోలా మారి, బీజేపీ లేపిన సెంటిమెంట్ తో గోమాస బయట పడే అవకాశం 90 శాతంగా ఉన్నాయి. అసలు బీజేపీ ప్రభావం లేదని, గ్రూప్ తాగదాలతో గెలవదు అనే స్థాయి నుండి అందరి చూపు పెద్దపల్లి పార్లమెంట్ పై దృష్టి సారించేలా చేశాయి. ఈసారి గెలిస్తే గోమాసకు మంత్రి పదవి ఖాయంగా చర్చలు జోరందుకున్నాయి. పెద్దపల్లి మరోసారి ఢిల్లీలో వార్తల్లోకి రానున్నదని రాజకీయ విశ్లేషకుల భావన. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా ఉన్నా, ఓటర్ల తీర్పును అందరు గౌరవించాల్సిందే.... కాగా మరో ఇరవై రోజుల్లో నాయకుల భవిష్యత్ తెలనున్నది.

# 130 మందికి ఆహ్వానం30 మంది హాజరు

**హైదరాబాద్, మే 16:**బీఆర్ఎస్ పార్టీలో మరో చిచ్చు మొదలైందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు పూర్తి కావడంతో ఆ పార్టీ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్ చేసింది. ఎలాగైనా ఎమ్మెల్సీ సీటును గెలుచుకోవాలని ప్లాన్ చేసింది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలను సిద్ధం చేసింది కారు పార్టీ. హైదరాబాద్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక రివ్యూ సమావేశానికి రావాలని ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాలు, నియోజకవర్గాల ముఖ్యనేతలకు పిలుపు ఇచ్చారు కేటీఆర్. విచిత్రం ఏంటంటే 130 మందిని రమ్మంటే.. కేవలం 30 మంది రావడంతో కాసింత అసహనం వ్యక్తం చేశారట ఆ పార్టీ ఉపాధ్యక్షుడు. ఎందుకిలా జరిగిందని కీలక నేతలతో అన్నట్లు సమాచారం.ఇందుకు కారణాలు లేకపోలేదు. సమావేశానికి రాని వారిలో వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు వంటి నేతలు ఉన్నారు. ఉపఎన్నిక అభ్యర్థి రాకేష్‌రెడ్డిని ఆయా నేతలు గట్టిగా వ్యతిరేకించినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో డుమ్మా కొట్టారన్నది బలంగా వినిపిస్తున్నమాట. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న రాకేష్‌రెడ్డి ఏకపక్షంగా ఎంపిక చేయడమే మాజీల అసంతృప్తికి కారణమని తెలుస్తోందిబీఆర్ఎస్ భవన్‌లో ఎప్పుడు మీటింగ్ పెట్టినా భారీగా నేతలు వచ్చేశారు. ఇప్పుడు నేతల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతోందని అంటున్నారు. అన్నట్టు ఆ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని ఓపెన్‌గా చెప్పేశారు. ఈ లెక్కన ఆ పార్టీలో ఉన్న నేతలు ముందుగా వేరే పార్టీతో టచ్‌లో ఉన్నారా అన్న అనుమానాలు లేకపోలేదు. కొద్దిరోజుల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు కూడా రానున్నాయి. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంకెంతమంది కారు దిగుతారో అన్న చర్చ అప్పుడే బీఆర్ఎస్ నేతల్లో మొదలైంది. రానున్న రోజుల్లో ఆ పార్టీలో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

# ఆగస్టులో సంక్షోభమా తప్పదా...

**హైదరాబాద్, మే 16:**తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన పొలిటికల్ వేడి ఎంపీ ఎన్నికలు ముగిసినా చల్లారట్లేదు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఓవైపు సీట్లు, ఓట్లు పెంచుకున్న బీజేపీ మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఇంకోవైపు ఈ మూడు పక్షాలు హోరాహోరీగా తలపడటంతో పార్లమెంట్ ఫలితాలు ఉత్కంఠ రేపుతున్నాయి.ప్రధాన పార్టీలు నువ్వానేనా? అన్నట్టుగా తలపడిన ఈ ఎన్నికల్లో జనం ఎటువైపు నిలిచారన్నదే తెలియాల్సి ఉంది.తమ పాలనకు రెఫరెండమన్న కాంగ్రెస్‌ను ఆదరించారా? బీజేపీకి మరింత బలాన్నిచ్చారా? గ్యారేజీకి పోయిన కారును సపోర్ట్ చేశారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.రిజల్ట్ ఎలా ఉన్నా, నేతల మాటలు మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్తమంటలు రాజేస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డికి ఆగస్టు సంక్షోభం ఎదుర్కోక తప్పదంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చేసిన కామెంట్స్.. దుమారం రేపుతున్నాయి.బీజేపీ నేతల వ్యాఖ్యలకు అదేస్థాయిలో కౌంటర్ ఇస్తున్న కాంగ్రెస్‌నాయకులు%ొ% బీజేపీ, బీఆర్ఎస్ నుంచి చేరికలతో రాబోయే రోజుల్లో తమ అసెంబ్లీబలం 90కి పెరుగుతుందంటున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ ఇప్పటికే పలుమార్లు పొలిటికల్ బాంబులు పేల్చిన బీఆర్ఎస్ నేతలు.. జాతీయ పార్టీలకు చెమటలు ఈ ఎన్నికల్లో పట్టించామంటోంది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో జూన్4 తర్వాత చూడాలంటున్నారు కేటీఆర్.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిక చివరి రోజులేనా? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలో భారతీయ జనతా పార్టీ కూల్చేయబోతోందా? తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు సంక్షోభం తప్పదా? రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బిజెపి డెడ్ లైన్ ఫిక్స్ చేసిందా? అంటే ఈ ప్రశ్నలకు బిజెపి సీనియర్ నాయకులు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు బలం చేకూర్చే విధంగా ఉన్నాయి.. ఆ మధ్య తెలంగాణ రాష్ట్రంలో ఏక్ నాథ్ షిండే లు పుట్టుకొస్తారని బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. మరోసారి ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో ఆగస్టు తరహా సంక్షోభం వస్తుందని ఆయన అన్న మాటలు చర్చకు దారితీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిని సకాలంలో అమలు చేయకపోతే ఇబ్బందులు తప్పవు. ఇచ్చిన హామీలను ఆగస్టులో నెరవేర్చాలి. లేకుంటే ఆగస్టు తరహా సంక్షోభం ఖాయమని" లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కమలం పార్టీ నాయకులు కూల్చేస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి డబుల్ డిజిట్ స్థానాలు కనుక వస్తే.. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇటీవల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు పై వాటిని బలపరుస్తున్నాయి. పెద్దగా వివాదాల జోలికి పోనీ లక్ష్మణ్ లాంటి నాయకుడు కూడా.. సంచలన వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. బిజెపి పెద్దల ఆదేశాలు లేకుండా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయరని, కచ్చితంగా తెలంగాణలో బిజెపి పెద్దలు గట్టి ప్లాన్ చేశారనే చర్చ నడుస్తోంది.ఇక ఇటీవల ప్రధానమంత్రి రెండుసార్లు తెలంగాణకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అధికారిక కార్యక్రమంలో విమర్శల జోలికి పోకుండా తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులను మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. అంతేకాదు ఆ సందర్భంలో ఆయనను బడే భాయ్ అని సంబోధించారు. దానికి మోడీ కూడా సమ్మతం అన్నట్టుగా ఓకే చెప్పారు. ఆ మధ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొంతకాలానికి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు.. రాష్ట్రానికి రావలసిన నిధులు, వివిధ ఉద్యోగుల కేటాయింపు పై చర్చించారు. రేవంత్ కలిసిన వెంటనే హోంశాఖ మంత్రి సివిల్ సర్వెంట్లు, ఐపీఎస్ ఆఫీసర్లను కేటాయించారు. అయితే ఇటీవల ఎన్నికల సందర్భంగా అటు రేవంత్ రెడ్డి.. ఇటు నరేంద్ర మోడీ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. అమిత్ షా కూడా తీవ్రస్థాయిలోనే ఆరోపణలు చేశారు. అయితే ఆ మధ్య రేవంత్



రెడ్డి అమిత్ షా డీప్ ఫేక్ వీడియోను ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశారని ఆరోపిస్తూ.. కేంద్ర హోంశాఖ తాఖీదులు పంపించింది. దీనికి రేవంత్ కూడా దీటుగానే బదులిచ్చారు. అయితే అది రెండు పార్టీల మధ్య దూరాన్ని పెంచిందని.. అదే ప్రస్తుత పరిస్థితులకు కారణమైందని వార్తలు వినిపిస్తున్నాయి.ఇక ఇటీవల పలుమార్లు విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని పడగొడతారు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. ప్రభుత్వాన్ని పడగొడితే.. ఆ తర్వాత తాను ఏం చేస్తానో స్పష్టం చేశారు. అలాంటి పరిస్థితుల్లో తాను ఇంకో మార్గాన్ని ఎంచుకుంటానని రేవంత్ స్పష్టం చేశారు. ఇక ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మీద గెలిచిన వారే కాకుండా.. భారత రాష్ట్ర సమితిలో గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు వంటి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా చాలామంది క్యూలైన్లో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. ఒకవేళ భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర తరహా ప్రయోగాన్ని తెలంగాణపై చేస్తే.. అది అంతిమంగా బిజెపికి నష్టం చేకూర్చుతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. ప్రజాస్వామ్యుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడితే.. అది కేంద్రంలోని బిజెపి పెద్దలకు మాయని మచ్చగా మిగులుతుందని చెబుతున్నారు.

## కాంగ్రెస్ లో క్యాంపుల కలకలం



**ఖమ్మం, మే 16:**తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు పూర్తైపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక నుంచి పూర్తి స్థాయిలో పరిపాలనపై దృష్టిపెడుతానని చెబుతున్నారు. రుణమాఫీ,కాంగ్రెస్ హామీల పూర్తిస్థాయి అమలు, మండలాలు, జిల్లాల రేషనైలేషన్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతానని అంటున్నారు. అయితే టీ-కాంగ్రెస్ బాస్‌గా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన ఈ కామెంట్స్ సంగతి అటుంచితే..ఆ పార్టీలో కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మంత్రి వర్గానికి చెందిన కొందరు ముఖ్యుల వ్యవహార శైలితో అప్పుడే కాంగ్రెస్‌లో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీకి సంబంధించిన కీలక నేతలు రహస్యంగా భేటీ అవుతుండడంతో..ఈ ప్రచారానికి మరింత ప్రయార్టీ ఏర్పడినట్లైంది.రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసిన వెంటనే రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన స్వంత ఊరు ధన్వాడలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారివురు సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదే టైంలో ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలతో పాటు తన అనుయాయులతో కేరళ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం మంత్రుల భేటీలు,టూర్ల గురించి అస్సలు మాట్లాడడం లేదు. ఎన్నికలు పూర్తైనందున ఇక నుంచి పరిపాలనపైనే పూర్తిస్థాయిలో నజర్ పెట్టనున్నట్లు చెప్పుకొస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి ఈ రకమైన స్టేట్ మెంట్స్ ఇస్తున్నప్పుడు..భట్టీ-దుద్దిళ్ల భేటీ,పొంగులేటి కేరళ టూర్ వెనక ఉన్న మతలబేంటి అనే అంశమే ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ మారింది.లోక్ సభ ఎన్నికలకు ముందు టీ-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తామేమీ కూల్చబోమని..కానీ,దాని అంతల అదే కూలిపోతే మాత్రం మేమేం చేయలేమని చెప్పుకొచ్చారు. ఇక రెండు రోజుల క్రితం బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా కీలక వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని వెల్లడించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇవే సంకేతాలిచ్చారు. దీంతో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తికా గానే..కాంగ్రెస్ సర్కార్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చనే ప్రచారం జోరుగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న మంత్రులు కూడా క్యాంపు రాజకీయాలు నడుపుతుండడంపై ఆసక్తికర చర్చ మొదలైంది. పొంగులేటి కేరళ వెళ్లడం..విక్రమార్క,శ్రీధర్ బాబు భేటీ కావడంతో..అప్పుడే సర్కార్‌లో లుకలుకలు మొదలయ్యాయనే టాక్ వినిపిస్తోంది. వెరసి టీ-బీజేపీ నేతల స్టేట్ మెంట్లు..ఇటు అమాత్యుల వరుస భేటీలతో రేవంత్ సర్కార్‌కు ఏదో ఒక రకంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడవచ్చనే డిస్కషన్ మాత్రం జరుగుతోంది.అయితే ఇదే అంశాన్ని టీ-పీసీసీ నేతల వద్ద ప్రస్తావించినప్పుడు మాత్రం తమ పార్టీలో అలాంటి క్యాంపు రాజకీయాలేం నడవడం లేదని కొట్టిపారేస్తున్నారు. కేవలం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున పొంగులేటి విడిది కోసం కేరళకు వెళ్లి ఉంటారని చెబుతున్నారు. అలాగే భట్టివిక్రమార్క-దుద్దిళ్ల శ్రీధర్ బాబు భేటీ వెనక కూడా అంతలా అంతర్యమేమీ లేదని కొట్టిపారేస్తున్నారు.

# అసద్ లో టెన్షన్...

**హైదరాబాద్, మే 16:**ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి టెన్షన్ పట్టుకుందట..! ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటేమైనా చేజారుతోందా..? అనే ఆందోళనలో ఉన్నారంటా..! ఈసారి హైదరాబాద్ లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో కేవలం 46.06 శాతమే పోలింగ్ నమోదైంది. ఈ పార్లమెంట్ పరిధిలో ఎంఐఎంకు స్ట్రాంగ్ హోల్డ్ ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లైన చార్మినార్,యాకుత్ పురా,చంద్రాయగుట్టల్లో 42 నుంచి 48 శాతం ఓట్లే పడ్డాయి. అలాగే పతంగికి గట్టి పట్టున్న మలక్‌పేట్‌లోనూ ఈసారి ఓటింగ్ శాతం భారీగా తగ్గిపోయింది. ఇక్కడ గత ఎన్నికలతో పోల్చితే ఓట్లేసేందుకు ఓటర్లు పెద్దగా ఆసక్తిని కనబర్చలేదు. అయితే యాకుత్ పురా,చార్మినార్, చంద్రాయణ్ గుట్ట మాదిరే పతంగికి గట్టి హోల్డ్ ఉన్న మలక్‌పేట్‌లోనూ ఓటింగ్ శాతం తగ్గడంపైనే ఆపార్టీ చీఫ్ అసద్ టెన్షన్ పడుతున్నారు.హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని గోషామహల్,కార్వాన్‌లో బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ యాకుత్‌పురా, చంద్రాయణ్ గుట్ట,మలక్‌పేట్,చార్మినర్ కన్న ఎక్కువ పోలింగ్ నమోదైంది. దీంతో పాటు ఎంఐఎంకు పట్టున్నాయనుకుంటున్న సెగ్మెంట్లలోనూ ఈసారి బీజేపీ అభ్యర్థి మాధవీలతా ప్రచారంతో హోరెత్తించారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను ప్రస్తావిస్తూ..క్యాంపెయిన్‌లో దూసుకుపోయారు. ఈమె దెబ్బకు అసదుద్దీన్ కూడా హిందూ దేవాలయాలకు వచ్చి దర్శనం చేసుకోవాల్సి వచ్చింది. అందుకే ఈసారి పోల్ మ్యానేజ్ మెంట్‌లో బీజేపీ అభ్యర్థి మాధవీలతా సక్సెస్ అయినట్లు అసద్ భావిస్తున్నారు. దీనికి తోడు గోషామహల్,



కార్వాన్ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెరగడం కూడా ఓవరాల్‌గా ఎక్కడ బీజేపీకి లాభిస్తుందోనని బెంగ అసద్‌ను వెంటాడుతోంది.గోషామహల్,కార్వాన్‌లలో 55 శాతం వరకు పోలింగ్ జరిగింది. ఇక్కడ మెజార్టీ ఓట్లు బీజేపీకే పడుతాయనడంలో ఏ మాత్రం సంకోచం లేదు. ఇక్కడి మెజార్టీ ఓటర్లు ఎంఐఎం పేరు చెబితేనే మండిపడుతుంటారు. ఈసారి ఈనియోజవర్గాల్లోని టెంపుల్స్‌ను అసదు దర్శనం చేసుకొని వారి ఓట్లను ప్రసన్నం చేసుకునేందుకు యత్నించారు. అయితే మాధవీలతా అసదు ప్రయత్నాలను వమ్ము చేయడమే కాకుండా ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న సెగ్మెంట్లలోనూ ఆమె తన ప్రచారంతో హోరెత్తించారు. దీంతో హైదరాబాద్ పార్లమెంట్ దంగల్ ఆసక్తికరంగా మారడం..బీజేపీ..ఎంఐఎం మధ్య హోరాహోరీ పోరు జరగడంతో..ఏదైనా మిరాకిల్ జరిగి తనకేమైనా నష్టం జరుగుతుందా..? అనే ఆందోళనలో అసదుద్దీన్ ఉన్నారంటా..!

# కంగనా కు అంత ఈజీ కాదా

**సిమ్లా మే 16:**దేశంలో పార్లమెంట్ కు 4వ ఫేజ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఐక ఐదో ఫేజ్ కు కొన్ని రాష్ట్రాలు సిద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 7వ ఫేజ్ కు చివరి గడువు కావడంతో ప్రధాని నరేంద్రన మోడీ కాశీ నుంచి తన నామినేషన్ దాఖలు చేశారు. ఇదే రోజు మరో అభ్యర్థి బాలీవుడ్



నటి కంగనా రౌనత్ తన నామినేషన్ ను దాఖలు చేసింది. దీంతో దేశం దృష్టి కంగనాపై పడింది. అసలు ఆమె గెలుస్తుందా? ఆమె గెలుపునకు ఏం చేయాలన్న దానిపై విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.2009 నుంచి 2021 వరకు, మండి స్థానానికి మూడు సాధారణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడుసార్లు కాంగ్రెస్ తన ఉనికిని చాటుకుంది. 2009 సార్వత్రిక ఎన్నికల్లో వీరభద్ర సింగ్, 2013, 2021 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రతిభా సింగ్ మండి స్థానం నుంచి పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికయ్యారు.17 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్న మండికి జూన్ 1వ తేదీ పోలింగ్ జరగనుంది. అయితే ఈ ప్రాంతంలో బీజేపీ బాలీవుడ్ నటి అయిన కంగనా రౌనత్ ను బరిలోకి దింపింది.కంగనాను ప్రకటిస్తారన్న విషయం బీజేపీ వర్గాలకు ముందే తెలుసు. ఎందుకంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆమె అభిమాని. గత రెండేళ్లుగా తన రాజకీయ అరంగేట్రం గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆమె కూడా పాల్గొన్నారు.కంగనా మండి జిల్లాలోని ఒక చిన్న పట్టణంలో జన్మించారు. కాబట్టి స్థానికత వర్తిస్తుందని పార్టీ వర్గాలు చెప్పుయి. ఆమె ముత్తాత సర్జు సింగ్ రనౌత్ గతంలో ఎమ్మెల్యేగా పని చేశారు. ఆమె తల్లి, ఆశా రనౌత్, మండిలో పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందింది. ఆమె తండ్రి అమర్‌దీప్ వ్యాపారవేత్త.మండి సిట్టింగ్ ఎంపీ, రాష్ట్ర శాఖ అధ్యక్షురాలైన ప్రతిభా సింగ్ కుమారుడు విక్రమాదిత్య. ప్రతిభా సింగ్ ఈ పార్లమెంట్ స్థానం నుంచి మూడు సార్లు విజయం సాధించింది. కానీ, 2019లో ఓటమి పాలైంది. తర్వాత 2021లో ఉపఎన్నిక జరగగా.. భారీ తేడాతో విజయం సాధించింది. 6 సార్లు హిమాచల్ సీఎంగా పనిచేసిన ఆమె భర్త వీరభద్ర సింగ్ మరణం తర్వాత వచ్చిన ఎన్నికలు కాబట్టి సానుభూతి కూడా తోడైంది.ఈ సారి పరిస్థితులను గమనిస్తే.. మోడీ వేవ్, కంగనా చరిష్మా కలిసి మండి బీజేపీ ఖాతాలోకి వెళ్లే అవకాశాలు దండిగా కనిపిస్తున్నాయి. రెండు సార్లు సిమ్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన విక్రమాదిత్య పార్లమెంట్ ఎన్నికల్లో అంతగా రాణించకపోవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి నేపథ్యంలో 'నేను హిందువును, రాముడి ఆశీస్సులు ఉంటాయి' అంటూ చెప్పుకోవల్సిన పరిస్థితి విక్రమాదిత్యకు ఏర్పడింది. పైగా చివరి నిమిషం వరకు ఆయనను ప్రకటించకపోవడం కొంత వరకు మైనస్ కావచ్చన్న అభిప్రాయాలు ఉన్నాయి.కంగనా రామ్ లల్లా ప్రాణ ప్రతిష్టకు హాజరవడం, బాలీవుడ్ లో మంచి గుర్తింపు ఉన్న నటి, దైవ భక్తురాలు, కుటుంబం రాజకీయ నేపథ్యం ఇవన్నీ ఆమెకు ప్లస్ పాయింట్లుగా కనిపిస్తున్నాయి. నిన్న నామినేషన్ సందర్భంగా తీసిన భారీ ర్యాలో మాజీ సీఎం పాల్గొనడంతో పాటు భారీగా జనం తరలివచ్చారు. ఇవన్నీ ఆమె గెలుపును నల్లేరుపై నడకలాగా మారుస్తాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మారిపోయిన వాతావరణం
# తడిసి ముద్దైన వరిధాన్యం



**హైదరాబాద్, మే 16:**వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దైంది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారు అధికారులు. దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి ముద్దైంది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావు పేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా పరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. వెంటనే పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలపై కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షం ధాటికి పలువురు రైతుల ధాన్యం కొట్టుకు పోవడంతో కాపాడుకునేందుకు రైతులు వర్షంలోనే అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. వారసంతలో చిరువ్యాపారులు వాన ధాటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.కుభీరు మండలంలోని సిర్పెల్లి తండా, గొడిసెర్చ్, తదితర గ్రామాల్లో ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసింది. కోసి ఆరబెట్టిన మొక్కజొన్న, నువ్వు పంటలు తడిసి ముద్దయ్యాయి. సిర్పెల్లి తండాలో విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్ గద్దె పై నుంచి పడిపోయింది పలుచోట్ల స్తంభాలు వంగిపోయి విద్యుత్తు సరఫ రాకు అంతరాయం ఏర్పడింది.

# యూకే ఎన్నికల్లో కరీంనగర్ బిడ్డ

**కరీంనగర్, మే 16:**బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలుగు వ్యక్తి సిద్ధమయ్యారు.. ఈయన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరంకు చెందిన ఉదయ్ నాగరాజు. యూకేలోని లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థిగా పార్టీ ప్రకటించింది. "నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ అనేది అక్కడి బౌండరీ కమిషన్ సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం.అయితే, యూకేలోని ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలెక్టోరల్ కాల్కులస్ పక్రారం నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలువబోతుందని అంచనా వేసింది. ప్రస్తుతం బ్రిటన్ లోనూ ఎన్నికల హడావిడి మొదలయింది. భారతదేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి ఉంది.

**మంచి పట్టు సాధించిన ఉదయ్**

కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ఉదయ్ నాగరాజు జన్మించారు. శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంతరావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచే కష్టపడేతత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచాలుగా ఎదిగారు. బ్రిటన్ లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్ లో పాలనా శాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రభావం ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీలాబ్స్ అనే థింక్-ట్యాంక్ ని నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు ఉదయ నాగరాజు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్ కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్ గా, వాలంటీర్ గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా ఒక దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంతో సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు.దాదాపు అన్ని సర్వే సంస్థల పక్రారం ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పనుంది. ప్రఖ్యాత తెలుగు రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా ఈ సర్వేల ఆధారంగా కన్సర్వేటివ్ పార్టీ కనీవిని ఎరుగని రీతిలో ఓడిపోయి లేబర్ పార్టీ గెలుస్తుందని విశ్లేషించారు. గత కొన్ని ఎన్నికల్లోనూ లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఈ నెల జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. దీనితో తెలుగు బిడ్డ ఉదయ్ నాగరాజు కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుంది

# వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలి

**-మంథనిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**



**మంథని:** వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మంథని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు గురువారం మంథని అంబేద్కర్ చౌక్ లో రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై మంథని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500 బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యెగోళపు శంకర్ గౌడ్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు బత్తుల సత్యనారాయణ, ఎరుకల రవి, మాచిడి సత్యనారాయణ గౌడ్, పుప్పాల తిరుపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఆకస్‌ను ఆపండి..!

## అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను కోరిన చైనా



బీజింగ్ : అకస్ అణు జలాంతర్గామి ఒప్పందాన్ని నిలిపివేయాలని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను చైనా కోరింది. అంతర్జాతీయ సమాజం దీనిపై ఒక స్పష్టమైన నిర్ధారణకు వచ్చేవరకు ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లకుండా ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ కోరారు. ఇందుకోసం అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఇఎ), అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్‌పిటి) వంటి వేదికలను చైనా ఉపయోగించుకుంటుందని, ఈ ఒప్పందానికి సంబంధించిన రాజకీయ, చట్టపరమైన, సాంకేతిక అంశాలను కూలంకషంగా చర్చిస్తుందని చెప్పారు. ఇటీవల వియన్నాలో చైనా రాయబార కార్యాలయం నిర్వహించిన అకస్‌పై అధ్యయనానికి సంబంధించిన వర్క్‌షాప్ గురించి వ్యాఖ్యానించమని కోరగా వెన్‌బిన్ పై విధంగా స్పందించారు. ఈ నెల 10న దీనిపై సెమినార్ జరిగింది. దాదాపు 50దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఐఏఇఎ కార్యదర్శివర్గం, చైనా, ఇతర దేశాలకు చెందిన మేథావులు, నిపుణులు హాజరయ్యారు. వందమందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో అకస్ భద్రతపై, పర్యవేక్షణ గురించి చర్చల్లో పాల్గొన్నారని, ఇది చూస్తేనే ఈ అంశంపై అంతర్జాతీయ సమాజానికి గల ఆందోళన, దృష్టి తెలుస్తోందని వెన్‌బిన్ పేర్కొన్నారు. అకస్ అణు జలాంతర్గామి ఒప్పందం ప్రాంతీయ శాంతి, భద్రతలను కొనసాగించాలనే ప్రయత్నాలను దెబ్బతీస్తుందని వెన్‌బిన్ చెప్పారు. అణు జలాంతర్గాములపై సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు త్రైపాక్షిక భద్రతా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. దీనివల్ల ఆయుధ పోటీ పెరుగుతుందని, అంతర్జాతీయ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని దెబ్బతీస్తుందని చైనా పేర్కొంటోంది. చైనా ఈ ప్రాంతంలోని ఇతర దేశాలు దీనిపై పదే పదే అనుమానాలు,ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయని, తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని చైనా ప్రతినిధి పేర్కొన్నారు.

# ప్రబీర్ అరెస్టు చెల్లదు

## తక్షణమే విడుదల జేయుండి

న్యూఢిల్లీ: న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, జర్నలిస్టు, రచయిత ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని, ఆయనను బెయిలుపై తక్షణమే విడుదలజేయాలని సుప్రీం కోర్టు బుధవారం చారిత్రాత్మక తీర్పునిచ్చింది.కోర్టు తీర్పు నేపథ్యంలో బుధవారం రాత్రి 9.30 గంటలకు ప్రబీర్ పుర్కాయస్థ జైలు నుంచి విడుదలయ్యారు.ప్రశ్నించేవారిపై దేశ ద్రోహ నేరం వంటి తప్పుడు కేసులు బనాయించి స్వతంత్ర మీడియా పీకనులిమేస్తున్న నిరంకుశ మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పు ఇది. 2023 ఆగస్టులో 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన ఓ కట్టు కథ ఆధారంగా అదే సంవత్సరం అక్టోబరు3న ఢిల్లీ పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. భారత దేశాన్ని దెబ్బ తీసేందుకు విదేశీ శక్తులతో కుమ్మక్కయ్యారని ప్రబీర్‌పైన, న్యూస్‌క్లిక్‌పైన వారు అభియోగాలు మోపారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడి అరెస్టు విషయంలో ఢిల్లీ పోలీసులు కనీస ప్రాథమిక నియమాలు కూడా పాటించకుండా ఎందుకంత తొందరపాటుతో వ్యవహరించారని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఇది సహజ న్యాయసూత్రాలను, కోర్టు మునుపటి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. 2023 అక్టోబరు4వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రబీర్‌పై రిమాండ్ ఆర్డర్ జారీ చేసిన కొన్ని గంటల తరువాత ప్రబీర్ లాయర్‌కు రిమాండ్ దరఖాస్తు ప్రతిని ఇచ్చారని కోర్టు పేర్కొంది. అక్టోబరు3న వందలాది మంది అధికారులు న్యూఢిల్లీలోని దాదాపు 100 ప్రదేశాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. అసాధారణమైన రీతిలో మూకుమ్మడి దాడులు నిర్వహించి, డజన్ల కొద్దీ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో ఎలక్ట్రానిక్ పరికరాలను ఇతర వస్తువులను తీసుకెళ్లారు. న్యూస్‌క్లిక్‌లో ప్రస్తుతం, గతంలో పనిచేసిన ఉద్యోగులను గంటల తరబడి విచారించారు. ప్రబీర్ అరెస్టు చట్ట విరుద్ధమని తీర్పు ఇచ్చిన కోర్టు ఆయనను బెయిలుపై విడుదల చేయాలని ఆదేశించింది. " మేము ఆయనను ష్యూరిటీ లేకుండా విడుదల చేయవచ్చు. కానీ, చార్జిషీట్ దాఖలైనందున ష్యూరిటీ , బెయిలు బాండ్‌తో విడుదల జేస్తున్నాం అని కోర్టు పేర్కొంది. ఈ కేసులో విచారణను ఏప్రిల్30తో ముగించిన సుప్రీం కోర్టు తన తీర్పును రిజర్వులో ఉంచి బుధవారం ప్రకటించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ట్రయల్ కోర్టు కొన్ని షరతులతో బెయిలు మంజూరు చేసింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రబీర్ ఏడు నెలలుగా అకారణంగా జైలులో మగ్గారు. ఆయన కస్టడీని పదే పదే పొడిగింపును కోరిన ఢిల్లీ పోలీసులు చివరకు క్రూరమైన ఉగ్రవాద వ్యతిరేక చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద అభియోగాలు మోపుతూ 8,000 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. న్యూస్ క్లిక్ ఈ చార్జిషీట్‌ను నిరాధారమైనది, కుట్రపూరితమైనదని తోసిపుచ్చింది. ప్రబీర్ అరెస్టును భారత దేశంలోను, ప్రపంచ వ్యాపితంగా ఉన్న ప్రగతి శీల శక్తులు ఖండించాయి. బిజెపి నేతృత్వంలోని మితవాద ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ ప్రబీర్‌ను వెంటనే విడుదలజేయాలని డిమాండ్ చేశాయి.



# ఇమ్రాన్ ఖాన్‌పై

## అవినీతి కేసు విచారణ వాయిదా

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై గల అవినీతి కేసు విచారణను 17వ తేదీ వరకు పాక్‌లోని అకౌంటబిలిటీ కోర్టు వాయిదా వేసింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖైదీగా వున్న అడియాలా జైల్లో భద్రతా పరమైన ఆందోళనలను ఇందుకు కారణంగా పేర్కొంది. గతేడాది ఆగస్టు నుండి రావల్పిండిలోని అడియాలా జైల్లో ఇమ్రాన్ వున్నారు. భద్రత సరిగా లేనందున విచారణను వాయిదా వేయాల్సిందిగా జైలు సూపరింటెండెంట్ చేసిన అభ్యర్థనను కోర్టు ఆమోదించిందని ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ పేర్కొంది. పంజాబ్‌లోని జైళ్ళపై దాడి చేస్తామంటూ కొన్ని నిషేధ సంస్థలు హెచ్చరికలు చేశాయని, పంజాబ్ రాష్ట్ర హెూం శాఖకు ఈ మేరకు బెదిరింపులు వచ్చాయని జైలు అధికారులు తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోనే అడియాలా జైలు అత్యంత సున్నితమైనది. ఇందులో 7వేల మందికి పైగా ఖైదీలు వున్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారితోపాటూ రాజకీయ ప్రముఖులు కూడా ఇక్కడ వున్నారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో జైలు చుట్టుపక్కల భద్రతను, బందోబస్తును పెంచామని చెప్పారు.



# 'మమ్ముట్టి'కి బాసటగా కేరళ నేతలు..



తిరువనంతపురం: తన సినిమా విషయంలో ఆన్‌లైన్ వేదికగా విమర్శలు ఎదుర్కొంటున్న మలయాళ స్టార్ నటుడు మమ్ముట్టికి కేరళ రాజకీయ నేతలు బాసటగా నిలుస్తున్నారు. మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పుళు' పేరుతో ఒక సినిమా వచ్చింది. రథీనా దీనికి దర్శకత్వం వహించారు. ఆమె దర్శకత్వంలో వచ్చిన తొలి సినిమా అది. అయితే అందులోని సన్నివేశాలు ఒక వర్గానికి వ్యతిరేకంగా ఉన్నాయంటూ 'రెండేళ్ల క్రితం వచ్చిన సినిమాపై ఇప్పుడు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు కారణం.. ఆ మహిళా దర్శకురాలి భర్త. ఆయన ఒక ఆన్‌లైన్ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఆ చిత్రం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఉందనడమే గాక, అలాంటి చిత్రంలో నటించడంపై మమ్ముట్టిని తప్పుపట్టారు. పలువురు నెటిజన్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ మలయాళ స్టార్‌ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. దాంతో ఆయన అభిమానులు, స్థానిక నేతలు ఆయనకు అండగా నిలుస్తూ తమ మద్దతు ప్రకటిస్తున్నారు. కేరళ రాష్ట్ర మంత్రులు వి.శివన్‌కుట్టి, కె.రాజన్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వంటి సీనియర్ నేతలు ఆ జాబితాలో ఉన్నారు. మమ్ముట్టితో దిగిన ఫొటోను షేర్ చేసిన శివన్.. ఆయన మలయాళ ప్రజలకు గర్వకారణమన్నారు. ఇది కేరళ అని, ఇక్కడ అలాంటి వ్యవహారాలు పని చేయవన్నారు. రాష్ట్రంలోని లౌకికవాద సమాజం అలాంటి ప్రచారానికి మద్దతు ఇవ్వదని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. దీనిపై ప్రస్తుతానికి ఈ స్టార్ యాక్టర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

# భారత్ చంద్రుడిపై

## కాలుమోపింది.. మనమేమో...



ఇస్లామాబాద్: పాకిస్థాన్ దయనీయ పరిస్థితిని వివరిస్తూ ఆ దేశ చట్టసభ సభ్యుడు సయ్యద్ ముస్తఫా కమల్.. భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రస్తావించారు. భారత్ చంద్రుడిపై కాలుమోపుతుంటే.. పాక్ మాత్రం ఇంకా మురుగు కాలువల్లో పిల్లల మరణాలనూ నివారించలేకపోతోందంటూ పార్లమెంటు సాక్షిగా వారి దయనీయ స్థితిపై వాపోయారు. ఆయన ప్రసంగం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. "టీవీలో చంద్రుడిపై భారత్ కాలుమోపినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత రెండు సెకన్లలోనే అదే తెరపై కరాచీలో పిల్లలు మురుగు కాలువల్లో పడి మరణించిన సమాచారం వచ్చింది. పాకిస్థాన్‌కు కరాచీ ప్రధాన ఆదాయ వనరు. రెండు నౌకాశ్రయాలు ఉన్నాయి. దేశానికి ఈ నగరం ముఖద్వారంలాంటిది. కానీ, 15 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో తాగునీరు కూడా అందడం లేదు. వచ్చిన కొద్దిపాటి నీటిని కూడా మాఫియా అక్రమంగా విక్రయిస్తోంది. దేశంలో 2.62 కోట్ల మంది పిల్లలు స్కూల్‌కు వెళ్లడం లేదు" అంటూ పాక్ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులను సయ్యద్ ముస్తఫా వివరించారు. గత ఏడాది భారత్ చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలుమోపిన తొలి దేశంగా రికార్డు సృష్టించింది. మరోవైపు పాక్ మాత్రం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోంది. పూర్తిగా ఐఎంఎఫ్ సాయంతో నెట్టుకొస్తోంది. మరిన్ని నిధుల కోసం ప్రస్తుతం చర్చలు జరుపుతోంది.

# భారత్‌లో పీవోకే విలీనం ఖాయం



కేంద్రంలో మరోసారి భాజపా అధికారంలోకి వస్తే మోదీ సర్కార్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కాషాయ పార్టీ 400 సీట్లు గెలిస్తే.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) భారత్‌లో విలీనం ఖాయమని అన్నారు. అంతేకాకుండా.. బాబా విశ్వనాథ ఆలయాన్ని నిర్మిస్తామని కూడా చెప్పారు. దిల్లీలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న బిశ్వశర్మ ఈ వ్యాఖ్యలు చేశారు. "డబుల్, ట్రిపుల్ సెంచరీలు ఎందుకు చేశారని సచిన్ తెందూల్కర్‌ను అడిగితే ఈ ప్రశ్నకు సమాధానం ఉండదు. అదేవిధంగా గత లోక్‌సభ ఎన్నికల్లో 300 సీట్లతో గెలుపొందిన భాజపా.. అయోధ్యలో రాముడి ఆలయాన్ని నిర్మించింది. ఈ ఎన్నికల్లో ఒకవేళ 400 సీట్లు సొంతం చేసుకుంటే శ్రీ కృష్ణుడి జన్మస్థలం మథురలో దేవాలయాన్ని, వారణాసిలో బాబా విశ్వనాథ ఆలయాన్ని నిర్మిస్తుంది. దీంతో పాటు పీవోకేను భారత్‌లో విలీనం చేసేందుకు కృషి చేస్తుంది" అని హిమంత బిశ్వశర్మ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో పీవోకే అంశంపై పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ జరగలేదని ఆ పార్టీపై హిమంత విమర్శలు గుప్పించారు. మరోవైపు పీవోకేలో ప్రస్తుతమున్న పరిస్థితిపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. 'ఆర్టికల్ 370 రద్దు తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో శాంతి నెలకొంది. కానీ, ప్రస్తుతం అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఆజాదీ నినాదాలు వినిపిస్తున్నాయి. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుందనడంలో సందేహం లేదు. దాన్ని తిరిగి మన దేశంలో కలిపేందుకు కృషి చేస్తాం" అని షా పేర్కొన్నారు.



# క్రీడలు



# ప్లేఆఫ్స్‌పై సన్‌రైజర్స్ గురి!

పీఎల్ 2024లో అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం ఉప్పల్ మైదానంలో గుజరాత్ టైటాన్స్‌ను ఢీకొట్టనుంది.ప్రస్తుతం 12 మ్యాచ్‌ల్లో 7 విజయాలు సాధించిన సన్‌రైజర్స్.. 14 పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ప్రస్తుతం ఉన్న సమీకరణాల దృష్ట్యా సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టేందుకు ఒక్క పాయింట్ మాత్రమే చాలు. గుజరాత్‌పై విజయం సాధిస్తే.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సగర్వంగా ప్లేఆఫ్స్ చేరుతుంది. గుజరాత్‌పై ఓడినా హైదరాబాద్‌కు ప్లేఆఫ్స్‌కు చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. కానీ వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి.. టాప్-2లో చోటు దక్కించుకోవాలని కమిన్స్ సేన చూస్తోంది. మెరుపు బ్యాటింగ్‌తో అదరగొడుతున్న సన్‌రైజర్స్‌ను సొంతగడ్డపై అడ్డుకోవడం గుజరాత్‌కు సవాలే. మే 8న ఉప్పల్‌లో లక్నోపై 166 పరుగుల లక్ష్యాన్ని ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 9.4 ఓవర్లలోనే సన్‌రైజర్స్ సాధించిన సంగతి



తెలిసిందే. వారం విరామం తర్వాత మరింత ఉత్సాహంతో ఆడనున్న సన్‌రైజర్స్.. గుజరాత్‌పైనా చెలరేగేందుకు సిద్ధమైంది. మరోవైపు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన గుజరాత్.. విజయంతో లీగ్‌ను ముగించాలని చూస్తోంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ మరోసారి మెరుపు ఆరంభాన్నిస్తే.. సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డితో పాటు షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్ దూకుడు కొనసాగించాల్సి ఉంది. బౌలింగ్‌లో టీ నటరాజన్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్‌తో కూడిన పేస్ త్రయం చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆరంభంలో భువీ స్వింగ్ బౌలింగ్‌తో వికెట్స్ పడగొడుతుంటే.. నటరాజన్, కమిన్స్ కొనసాగిస్తున్నారు. ఈ రోజు ఎలా చెలరేగుతారో చూడాలి. ఈ సీజన్‌లో గుజరాత్‌తో తొలి మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. ఇప్పటివరకు నాలుగు సార్లు ఇరు జట్లు తలపడగా.. మూడు మ్యాచ్‌ల్లో గుజరాత్ గెలిచింది.

## రాజస్థాన్‌పై పంజాబ్ గెలుపు..



ఐపీఎల్ 2024లో భాగంగా.. రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 145 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్.. ఇంకా 7 బంతులు మిగిలి ఉండాగానే ముగించేసింది. పంజాబ్ బ్యాటర్లలో కెప్టెన్ సామ్ కర్రన్ (63లి) చివరి వరకు ఉండి మ్యాచ్ ను గెలిపించాడు. పంజాబ్ బ్యాటర్లలో ప్రభ్ సిమ్రాన్ (6), జానీ బెయిర్ స్టో (14), రిల్లీ రోసో (22) పరుగులు చేశారు. ఆ తర్వాత శశాంక్ డకౌట్ కాగా.. జితేష్ శర్మ (22), అశుతోష్ శర్మ (17) పరుగులు చేశారు. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్ ఖాన్, చాహల్ తలో రెండు వికెట్లు తీశారు. ట్రెంట్ బౌల్ట్ కు ఒక వికెట్ దక్కింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్ల ధాటికి ఆర్ఆర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. చివరి వరకు పోరాడిన రియాన్ పరాగ్ (48) ఒక్కడే అత్యధికంగా స్కోరు చేశాడు. రాజస్థాన్ బ్యాటర్లలో యశస్వీ జైస్వాల్ (4), టామ్ కోహ్లర్-కాడ్మోర్ (18) మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఆ తర్వాత కెప్టెన్ సంజూ శాంసన్ (18) పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. రవిచంద్రన్ అశ్విన్ (28) పరుగుల చేసి కాస్త పర్వాలేదనింపించాడు. తర్వాత ధ్రువ్ జురేల్ డకౌట్ కాగా.. పావెల్ (4) పరుగులకు ఔటయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన ఫెరీరా (7), ట్రెంట్ బౌల్ట్ (12), అవేశ్ ఖాన్ (3) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్ స్కోరును కట్టడి చేశారు. పంజాబ్ బౌలింగ్ లో సామ్ కరన్ 2, హర్షల్ పటేల్ 2, రాహుల్ చాహర్ 2 వికెట్లు తీసుకున్నారు. అర్ష్ దీప్ సింగ్, నాథన్ ఇల్లీస్ తలో వికెట్ సంపాదించారు.

## పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు!



ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో ఆడుంటే.. ఢిల్లీ ప్లేఆఫ్స్‌కు చేరేదన్నాడు. తన వల్లే ఢిల్లీ గెలుస్తుందని కాదని, ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని చెబుతున్నా అన్నాడు. ఐపీఎల్ 2024లో మూడుసార్లు స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు పంత్‌పై ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అతడు ఆడలేదు. ఆ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఢిల్లీ జట్టుకు సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 47 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో తన చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ గెలిచింది. లక్నోను చిత్తు చేసిన ఢిల్లీ.. 14 పాయింట్లతో ప్రస్తుతం పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తమ చివరి మ్యాచుల్లో ఘోరంగా ఓడితేనే ఢిల్లీకి ప్లేఆఫ్స్‌కు చేరేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో లక్నో మ్యాచ్ అనంతరం పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. ఒకవేళ బెంగళూరుతో మ్యాచ్‌లో నేను ఆడుంటే.. నాకౌట్‌కు చేరేవాళ్లమేమో. అంటే నా వల్లే ఢిల్లీ టీమ్ గెలుస్తుందని కాదు. ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని అంటున్నా. బెంగళూరు మ్యాచ్‌లో ఓడిపోవడం మా పరిస్థితిని సంక్లిష్టంగా మార్చింది. ఆ మ్యాచ్‌లో మా ప్లేయర్స్ అద్భుతంగానే పోరాడారు. కానీ పరాజయం తప్పలేదు. లక్నోను ఓడించి రేసులోకి వచ్చాం. ఇక ఆ దేవుడి చేతుల్లోనే అంతా ఉంది' అని రిషబ్ పంత్ అన్నాడు. కోల్‌కతా, రాజస్థాన్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరగా.. మిగిలిన ఎండు స్థానాల కోసం ఐదు టీమ్స్ పోటీ పడుతున్నాయి.

## బంగారు పతకం గెలుచుకున్న నీరజ్ చోప్రా

ఒలింపిక్స్ ముందు భారత్ స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రాకు ఇదొక శుభపరిణామం. ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న అతను..మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగిన 27వ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధించాడు. బల్లాన్ని 82.27 మీటర్ల దూరానికి విసిరి పసిడి పతకాన్ని సాధించగలిగాడు. నీరజ్ చోప్రా స్వదేశంలో మొదటిసారిగా పోటీలో పాల్గొన్నాడు. నీరజ్, జెనా ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్ 2024కి అర్హత సాధించారు. అందుకే నేరుగా ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. ఫైనల్స్‌లో డిపి మనుని ఓడించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కాగా.. డిపి మను తన అత్యుత్తమ ప్రయత్నంతో 82.06 మీటర్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఉత్తమ్ పాటిల్ 78.39 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో కాంస్య పతకాన్ని సాధించాడు. 12 మంది సభ్యుల జావెలిన్ త్రో ఫైనల్లో మహారాష్ట్రకు చెందిన ఉత్తమ్ బాలాసాహెబ్ పాటిల్ 78.39 మీటర్లు విసిరి అత్యుత్తమంగా త్రో చేశాడు. ఇంతకుముందు దోహా డైమండ్ లీగ్ 2024లో జరిగిన టోర్నీలో నీరజ్ చోప్రా పాల్గొనడం



గమనార్హం. దోహా డైమండ్ లీగ్‌లో రెండో స్థానంలో నిలిచాడు. అక్కడ అత్యుత్తమంగా 88.36 మీటర్ల త్రో చేశాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాకుబ్ వాద్లెజ్ కంటే 3 సెంటీమీటర్ల వెనుకబడి ఉన్నాడు. జాకబ్ అత్యుత్తమంగా 88.38 మీటర్లు విసిరాడు. కాగా.. ఫెడరేషన్ కప్ జావెలిన్ త్రో ఫైనల్‌లో నీరజ్‌తో పాటు కిషోర్ జెనా, డిపి మను, రోహిత్ కుమార్, శివపాల్ సింగ్, ప్రమోద్, ఉత్తమ్ బాలాసాహెబ్ పాటిల్, కున్వర్ అజయ్‌రాజ్ సింగ్, మంజీందర్ సింగ్, బిబిన్ ఆంటోనీ, వికాస్ యాదవ్ మరియు వివేక్ కుమార్ పాల్గొన్నారు.

### మైస్నమ్ సంచలనం

థాయ్ లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో పెను సంచలనం నమోదైంది. 9వ ర్యాంక్ ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ ను భారత్‌కే చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారుడు మీరాబ లువాంగ్ మైస్నమ్ తొలిరౌండ్‌లో ఝలక్ ఇచ్చాడు. అర్హత మ్యాచ్‌లు ఆడి భారత్‌నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించిన ఏకైక షట్లర్ మైస్నమ్ మాత్రమే. బుధవారం హోరాహోరీగా సాగిన తొలిరౌండ్ పోటీలో మైస్నమ్ 21-19, 21-18తో వరుససెట్లలో ప్రణయ్ ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్ కేవలం 55 నిమిషాల్లోనే ముగిసింది. మైస్నమ్ 85వ ర్యాంక్ ప్లేయర్. ఇతర తొలిరౌండ్ పోటీల్లో కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో మాడ్స్ క్రిస్టోఫర్(డెన్మార్క్), సతీశ్ కరుణాకరన్ 13-21, 17-21తో హాంకాంగ్ చైనా షట్లర్ జాసన్ గునావాన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో 51వ ర్యాంకర్ అస్మిత చాలిహా మినహా.. మిగిలిన షట్లర్లందరూ పరాజయాన్ని చవిచూశారు. తొలిరౌండ్‌లో అస్మిత 19-21, 21-15, 21-14తో 54 నిమిషాల్లో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమూను ఓడించి రెండోరౌండ్‌కు చేరింది. ఫారూఖీ 13-21, 13-21తో గువా(చైనా), మాల్విక బన్సోద్ 11-21, 10-21తో హాన్(చైనా), హుడా 21-14, 14-21, 9-21తో టాన్(జర్మనీ) చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల డబుల్స్‌లో టాప్‌సీడ్ చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ శుభారంభం చేశారు. తొలిరౌండ్‌లో వీరు 21-13, 21-13తో మలేషియాకు చెందిన టాంగ్-పూరు, నూర్ మహ్మద్‌లను ఓడించారు. ఇక పురుషుల డబుల్స్‌లో ఎస్ పాండా-ఆర్ పాండా 21-9, 21-5తో భారత షట్లర్లను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు.

## రేప్ కేసులో నేపాల్ క్రికెటర్‌కు ఊరట..



అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే నిర్దోషి అని తేలింది. సందీప్ లామిచానేపై దాఖలైన అత్యాచారం కేసులో పటాన్ హైకోర్టు తుది తీర్పును వెలువరిస్తూ.. అతడిని నిర్దోషిగా ప్రకటిస్తూ గత తీర్పును తోసిపుచ్చింది. కాగా.. అతను టీ20 ప్రపంచ కప్ 2024 కోసం నేపాల్ తరుపున ఆడనున్నాడు. పటాన్ హైకోర్టు అధికార ప్రతినిధి తీర్థరాజ్ భట్టారాయ్ ప్రకారం.. సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ బెంచ్ నిర్ణయాన్ని తోసిపుచ్చింది. కాగా.. లమిచానేకు ఈ ఏడాది ప్రారంభంలో ఖాట్మండు జిల్లా కోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా.. రూ. ఐదు లక్షల జరిమానా విధించింది. సందీప్ ఓ యువతి అత్యాచారానికి పాల్పడ్డాడని.. 2022 జనవరి 10న జస్టిస్ శిశిర్ రాజ్ ధాకల్‌తో కూడిన సింగిల్ బెంచ్ అతన్ని దోషిగా నిర్ధారించింది. కాగా.. జిల్లా కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ క్రికెటర్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత 2023 నవంబర్ 4న ఖాట్మండు జిల్లా కోర్టు క్రికెటర్‌ను కస్టడీకి తీసుకుని విచారణ తర్వాత సుందరాలోని సెంట్రల్ జైలుకు పంపాలని ఆదేశించింది. కానీ, 2024 జనవరి 12న హైకోర్టు న్యాయమూర్తులు ధృవరాజ్ నందా, రమేష్ ధాకల్ విచారణ కొనసాగుతుండగానే బెయిల్‌పై విడుదల చేశారు. బెయిల్ పై విడుదలకు రూ.20 లక్షలు ఇవ్వాల్సి వచ్చింది. అయితే, కోర్టు అతనిని విదేశాలకు వెళ్లకుండా నిషేధించింది. అతను ఖాట్మండు నుండి బయటకు వెళితే మొదట పోలీసులకు తెలియజేయాలని ఆదేశించింది. మరోవైపు.. విదేశీ ప్రయాణాలపై నిషేధం ఉండటంతో లమిచానే సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలో.. ఫిబ్రవరి 27న జస్టిస్ సప్న ప్రధాన్ మల్లా, కుమార్ చుడల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ క్రికెట్ ఆడేందుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.



# వ్యాపారం



## ఎఫ్‌డిలపై ఎస్‌బిఐ వడ్డీ రేట్ల పెంపు




న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్‌దారులకు శుభవార్త తెలిపింది. ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను పెంచింది. సవరించిన వడ్డీ రేట్లు మే 15 నుంచి అమల్లోకి వచ్చాయని ఆ సంస్థ వెబ్‌సైట్‌లో తెలిపింది. కాలపరిమితిని బట్టి రూ.2 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 75 బేసిక్ పాయింట్లు (0.75 శాతం) మేరకు వడ్డీ పెంచింది. 46 రోజుల నుంచి 179 రోజుల గడువు గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం నుంచి 5.50 శాతానికి వడ్డీ రేటును చేర్చగా.. సీనియర్ సిటిజన్లకు 5.25 నుంచి 6 శాతానికి పెరిగింది. 180-210 రోజుల గడువు గల ఎఫ్‌డిలపై 6 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.5 శాతం వడ్డీ అందించనున్నట్లు పేర్కొంది. 211 రోజుల నుంచి ఏడాది లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 6.25 శాతానికి, సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం అఫర్ చేస్తోంది. అదే విధంగా రూ.2 కోట్ల పైబడిన బల్క్ డిపాజిట్లపై వడ్డీ 25 బేసిస్ పాయింట్లు పెంచి కాలపరిమితిని బట్టి 5.25 శాతం నుంచి 6.75 శాతం మధ్య వడ్డీ అందించనున్నట్లు ఎస్‌బిఐ తెలిపింది.

## భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిందే..!




న్యూఢిల్లీ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీఛార్జ్ బాదుడు షురూ కానుందని వచ్చిన రిపోర్టులకు భారతీ ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్ వ్యాఖ్యలు బలం చేకూర్చాయి భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిన అవసరం ఉందని గోపాల్ విట్టల్ అన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోనే టెలికం టారిఫ్‌లు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.200 పైన ఎఆర్‌పియు ఉందన్నారు. ప్రపంచంలోనే ఇది తక్కువన్నారు. భారతీ ఎయిర్‌టెల్ మార్చి త్రైమాసికం ఫలితాల వెల్లడి అనంతరం బుధవారం గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. పెట్టుబడికి తగిన ప్రతిఫలం పెరగాలంటే టారిఫ్‌లు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 5జి పెట్టుబడులకు ప్రతిఫలం తక్కువగానే ఉందన్నారు. ఇటీవల వొడాఫోన్ ఐడియా రూ.18,000 కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిధుల సమీకరణ స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. దేశంలో మూడు బలమైన ప్రయివేటు టెలికం ఆపరేటర్లతో సేవలు సరిపోతాయని అన్నారు. దీంతో పరోక్షంగా బిఎస్‌ఎన్‌ఎల్‌కు ఎసరు పెట్టాలని సంకేతాలు ఇవ్వడం గమనార్హం. ప్రస్తుత ఎన్నికల ఫలితాల తర్వాత ఛార్జీల పెంపునకు టెలికం కంపెనీలు ప్రణాళికలు వేస్తున్నాయని బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఓ రిపోర్ట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు ధరలు పెంచాలని యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయని వెల్లడించిన విషయం తెలిసిందే. ఆర్థిక సంవత్సరం 2023-24లో భారతీ ఎయిర్‌టెల్ నికర లాభం రూ.7,467 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.1,49,982 కోట్లకు చేరింది. మార్చి త్రైమాసికంలో రూ.2,072 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గడిచిన మార్చి త్రైమాసికంలో ఒక్కో వినియోగదారుడిపై కంపెనీకి సగటు రాబడి 8 శాతం పెరిగి రూ.193 నుంచి రూ.209కు చేరిందని గోపాల్ విట్టల్ తెలిపారు.

## కేవైసీ ధ్రువీకరణ మరింత సులభం



కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీ (కేఆర్ఏ)ల ద్వారా కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకో) వివరాల ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని సెబీ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానంలో శాశ్వత ఖాతా సంఖ్య (పాన్), పేరు, చిరునామా, మొబైల్ నంబరు లాంటి వివరాలను ఆదాయపు పన్ను విభాగం డేటాబేస్, ఆధార్ ఎక్స్ఎమ్ఎల్, డిజిలాకర్/ఎం-అధార్ లాంటి అధికారిక డేటాబేస్ ద్వారా కేఆర్ఏలు ధ్రువీకరిస్తాయి. అధికారిక డేటాబేస్ ప్రకారం కేవైసీ వివరాలు సరిగ్గా ఉన్నట్లు తేలితేనే, వాటిని ధ్రువీకరించిన వివరాలుగా పరిగణిస్తారని సిగ్నజీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అంకిత్ రతన్ తెలిపారు. డిజిటల్ పద్ధతిలో గుర్తింపు పత్రాల పరిశీలన విషయంలో, చాలా మంది మదుపర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ కొత్త విధానం పరిష్కారం చూపే అవకాశం ఉందని అంటున్నారు. డిజిటల్ ధ్రువీకరణకు ప్రాధాన్యం: డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పెట్టుబడులు పెడుతున్న మదుపర్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ పద్ధతిలో గుర్తింపు ధ్రువీకరణ పరిశీలనకూ అంతే ప్రాధాన్యం ఏర్పడిందని తెలిపారు. ఈనెలాఖరు కల్లా ఈ కొత్త విధానానికి తగ్గట్లుగా సాంకేతిక పరమైన మార్పులు చేసుకోవాలని ఎక్స్ఛేంజీలు, డిపాజిటరీలు, సంబంధిత మధ్యవర్తిత్వ సంస్థలకు సూచనలు అందాయి. సీఏఎంఎస్ కేఆర్ఏ, బీఎస్ఈ కేఆర్ఏ, ఎన్ఎస్ఈ కేఆర్ఏ లాంటివి కేఆర్ఏ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వ్యక్తుల కేవైసీ వివరాలను ఇవి నిర్వహిస్తుంటాయి.ఖ

## భారీగా పెరిగిన బంగారం ధర..



బంగారం, వెండి ధరలు మరోసారి భారీ షాక్ ఇచ్చాయి.. వరుసగా మూడు రోజులు తగ్గినట్లే తగ్గి భారీ స్థాయిలో పెరిగాయి. వెండి సైతం అదేస్థాయిలో పెరిగింది.అంతర్జాతీయ స్థాయిలో బంగారం స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర 2395 డాలర్లుగా కొనసాగుతోంది. స్పాట్ సిల్వర్ ధర 29.73 డాలర్ల వద్ద నమోదవుతోంది. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. బులియన్ మార్కెట్ ప్రకారం.. మే16వ ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,150గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.73,250 గా ఉంది. మే 15న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ..66,750తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి బుధవారంతో పోలిస్తే గురువారం రూ.430 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,310 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.73,410గా నమోదైంది.ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.67,150 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.73,260 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.67,250 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,370తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.67,150 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,260తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.66,150తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,260తో విక్రయిస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పెరిగాయి. గురువారం ఓవరాల్ గా కిలో వెండి రూ.87,600గా నమోదైంది. బుధవారంతో పోలిస్తే గురువారం రూ.400 పెరిగింది . ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూ ఢిల్లీలో కిలో వెండి రూ.87,600గా ఉంది. ముంబైలో రూ.87,600, చెన్నైలో రూ.91,100, బెంగుళూరులో 86,600, హైదరాబాద్ లో రూ.91,100తో విక్రయిస్తున్నారు.

## 350 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి.ఉదయం 9:24 గంటల సమయంలో సెన్సెక్స్ 386 పాయింట్లు లాభపడి 73,373 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 110 పాయింట్లు పుంజుకొని 22,310 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.46 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, ఎం అండ్ ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మారుతీ, పవర్‌గ్రిడ్, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, ఎల్ అండ్ టీ, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం అక్కడి స్టాక్ మార్కెట్లు రికార్డు గరిష్ఠాలకు చేరాయి. అక్కడి నుంచి సంకేతాలు అందుకున్న ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.2,833 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.3,788 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.11 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఈ కారుపై రూ.1.5 లక్షల డిస్కౌంట్..



కార్ల మార్కెట్లో స్కోడా కంపెనీకి ప్రత్యేక పేరు ఉంది. 100కు పైగా దేశాల్లో ఉన్న ఈ కంపెనీ నుంచి వివిధ మోడళ్లు మార్కెట్లోకి వచ్చాయి. స్కోడా నుంచి వచ్చిన ప్రతీ కారు ప్రత్యేకతను సంతరించుకుంటుంది. తాజాగా స్కోడా కంపెనీ కారు వాడే వారికి గుడ్ న్యూస్ చెప్పింది. ఈ కంపెనీకి చెందిన కొన్ని మోడళ్లపై డిస్కౌంట్లు ప్రకటిస్తున్నట్లు తెలిపింది. అయితే కాంప్లిమెంటరీ 3 ఇయర్స్, 45 వేల కిలోమీటర్ల వరకు మాత్రమే వర్తిస్తుంది. ఏయే కార్లపై ఎలాంటి తగ్గింపులు ఉన్నాయో చూద్దాం..స్కోడా కంపెనీ నుంచి రిలీజ్ అయిన స్కోడా కుషక్ భారత్ లో అత్యంత ప్రజాదరణ పొందింది. ఎస్ యూవీ మోడల్ అయిన దీనిని మార్కెట్లో 11.99 నుంచి 20.49 లక్షల వరకు విక్రయిస్తున్నారు. ఈ కారుపై రూ1.25 లక్షల వరకు డిస్కౌంట్ ఇవ్వనున్నారు. కుషాక్ మొత్తం నాలుగు వేరియంట్లలో లభించనుంది. 1.0 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్లు కలిగిన ఈ మోడల్ కు సంబంధించిన డిస్కౌంట్ ఈ నెల చివరి వరకు మాత్రమే ఉంటుంది. స్కోడా స్లోవియా ధర మార్కెట్లో 11.63 లక్షల నుంచి రూ.19.12 లక్షల వరకు విక్రయించనున్నారు. దేశీయ మార్కెట్లో స్లావియాకు మంచి పేరు ఉంది. అయినా దీని కొనుగోలుపై 1.5 లక్షల వరకు తగ్గింపును ప్రకటించారు. సూపర్ డిజైన్ తో పాటు ఆకట్టుకునే ఫీచర్స్ ఉన్న స్లావియాపై భారీ డిస్కౌంట్ తో రానుంది. త్వరలో మార్కట్లోకి స్కోడా కుషాక్,స్లావియాలు ఫేస్ లిఫ్ట్ లు రాబోతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న వాటిపై డిస్కౌంట్లు ప్రకటించడం ఆకర్షణీయంగా మారింది.

## ఎగిసిన భారత వాణిజ్య లోటు



న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ బుధవారం తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్‌లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్‌లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. "కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం." అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి. పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్‌లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్‌లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి. బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్‌తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయని తెలిపారు.




# ఆరోగ్యం



## ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్న గంజాయి..


ప్రజెంట్ యువత గంజాయి మత్తుకి గమ్మత్తుగా బానిసవుతోంది. ఈ గంజాయి మత్తులో చిత్తవుతూ దారి తప్పుతోంది. గంజాయి తీసుకున్న యువత మత్తులో సామాన్య ప్రజానీకం పై దాడులు దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకునేది కాకుండా సామాన్య ప్రజల ప్రశాంత జీవితానికి ఆటంకం కలిగిస్తున్నారు. గంజాయి మత్తులో మునిగిపోతూ మత్తులో తాము ఏమి చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. అసలు విషయం ఏంటంటే గంజాయి మత్తులో యువత తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. చిన్న చిన్న సమస్యలకై ఒత్తిడికి గురై మత్తులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై బానిసలుగా మారుతున్నారు. తెలిసి చేసిన తెలియక చేసిన అనారోగ్యం బారిన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తాజా అధ్యయనంలో తేలింది. దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ప్రాణాంతక సమస్యలు కూడా కలుగుతాయని తెలిపారు. ఈ విషయాన్ని పక్కన పెట్టి



విచ్చలవిడిగా గంజాయి వినియోగిస్తున్న వారికి తాజా అధ్యయనం షాక్ ఇచ్చింది.

స్కిజోఅఫెక్టివ్ డిజార్డర్?తో 27 ఏళ్ల మహిళ దీర్ఘకాలిక నొప్పితో కూడిన నాడీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతుంది. ఈ సమస్య పై పరిశోధకులు అధ్యయనం చేశారు. అయితే ఈ మహిళ ఈ నొప్పిని భరించలేక గంజాయి తీసుకొనేదంట. ఈ డోస్ రోజు రోజుకి పెరిగిపోవడంతో పరిస్థితి విషమించింది. మెంటల్?గా డిస్టర్బ్ తీవ్ర అలసట, నిద్ర సమస్యలు, ఆత్మహత్య ఆలోచనలు, తీవ్రమైన మానసిక ఇబ్బందులతో ఆమె ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. ఆమెను పరిశీలించిన వైద్యులు ఆమెతో గంజాయి వాడకాన్ని మానిపించారు. అప్పుడు ఆమెలోని మానసిక స్థితి కొద్ది కొద్దిగా మెరుగపడం గమనించారు. ఒక వేళ ఆమె అదే విధంగా గంజాయిని వినియోగిస్తే అది ఆమె ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడేదని వైద్యులు తెలిపారు. ఈ గంజాయి వల్ల భయభ్రాంతులు కలగడం, ఆందోళన కలుగుతాయని అధ్యయనంలో తేలింది. ఎక్కువ మోతాదులో గంజాయి తీసుకుంటే సైకోసిస్ అనే మానసిక అనారోగ్యానికి గురి చేస్తుందని మానసిక వైద్యులు చెబుతున్నారు.


## ఆరోగ్యంగా ఉండాలంటే.?



మారుతున్న కాలంతో పాటు మనిషి ఆహార పద్ధతులు సైతం మారిపోతున్నాయి. ప్రస్తుత బిజీ లైఫ్ లో ఎక్కువ శాతం మంది జంక్ ఫుడ్ ను అధికంగా తీసుకుంటున్నారు.శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పని ఒత్తిడి, నిద్రలేమి వంటి పలు కారణాల వలన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ లు పెరుగుతున్నాయి. దీని వలన గుండె సంబంధిత సమస్యలతో పాటు స్ట్రోక్, హార్ట్ ఎటాక్, హైపర్ టెన్షన్ వంటి అనారోగ్య సమస్యల ముప్పు వాటిల్లుతుంది.శరీరంలో ఉండే హానికరమైన కొవ్వులు రక్త సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిస్తాయి. అందుకే జీవన శైలితో పాటు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం వలన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించుకోవచ్చు. కొలెస్ట్రాల్ ను అదుపులో ఉంచుకోవడంతో పాటు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవడానికి ఎలాంటి డైట్ పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం.ప్రతిరోజు కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని వలన చెడు కొలెస్ట్రాల్ శాతం తగ్గి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. జంక్ ఫుడ్స్, స్వీట్స్, కూల్ డ్రింక్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి.

దాంతోపాటుగా కొన్ని రకాల ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ డైట్ ను ఫాలో కావడం వలన రక్త నాళాల్లో రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది. బీన్స్.. ఇందులో కరిగే పీచు చెడు కొలెస్ట్రాల్ తయారీని నివారిస్తుంది. అలాగే బీన్స్ లో మాంగనీస్, పొటాషియం, రాగి మరియు ఫోలిక్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచిది. ఇక వంకాయ.. ఇందులో అనేక రకాల విటమిన్లు, ఫైటో న్యూట్రియంట్లతో పాటు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తాయి. తరువాత సోయా చిక్కుళ్లు.. వీటిలో బీ3, బీ6 తో పాటు విటమిన్ -ఈ ఉన్నాయి. ఇది కొలెస్ట్రాల్ తొలగించే శక్తిని పెంచుతుంది. అలాగే సబ్జా గింజల పొట్టు పేగుల్లోకి కొలెస్ట్రాల్ ను చేరనివ్వదు. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే గుణం సబ్జా గింజలకు అధికంగా ఉంది. దాంతోపాటుగా ఓట్ మీల్, మొక్కజొన్న, అవిసె గింజలు శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తాయి. రక్తపోటు, రక్తం గడ్డ కట్టడాన్ని నియంత్రిస్తాయి. ఇక వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం వలన రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.

## మీ వయసు 30 దాటిందా?



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా ఎన్నో రకాల వ్యాధులు వస్తున్నాయి. చిన్న పెద్ద అందరికీ కూడా వ్యాధులు వస్తున్నాయి. నెగ్లెట్ చేస్తే చిన్న వ్యాధులు పెద్ద వ్యాధులుగా మారుతున్నాయి.అయితే ఆడవారి కంటే పురుషులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉంటారు. అస్సలు పట్టించుకోరు. అనారోగ్య సమస్యల లక్షణాలు కనిపించినా కేర్ చేయరు. ఆ తర్వాత ఆస్పత్రి పాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల జరిగిన సర్వేల ప్రకారం.. 30 ఏళ్లు దాటిన పురుషుల్లో కొన్ని రకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయట. వీటిని ప్రారంభంలో గుర్తించకపోతే.. చివరికి ప్రాణాల మీదకే వస్తుంది. ఇంతకీ పురుషులకు 30 ఏళ్లు దాటాక వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.30 ఏళ్లు వచ్చిన తర్వాత పురుషుల్లో ఎముకలు బలహీనంగా మారతాయి. ఈ వయసులో ఆహారం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. శరీరంలో విటమిన్ డి, క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలు రావచ్చు. అందుకే 30 సంవత్సరాల వయసులో పురుషులు కాల్షియం కచ్చితంగా తీసుకోవాల్సిందే. అలాగే వ్యాయామం కూడా చేయాలి.ప్రస్తుత కాలంలో ఉన్న ఆహారపు అలవాట్ల కారణంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది విపరీతంగా పెరిగిపోతుంది. కొలెస్ట్రాల్ ఉంటే గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మీ లైఫ్ స్టైల్లో ఖచ్చితంగా మార్పులు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పురుషులకు 30 ఏళ్లు దాటాక.. బరువు అనేది పెరుగుతూ ఉంటారు. ఒత్తిడి, సరైన వేళకు సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల బరువు అనేది పెరిగిపోతారు. అందుకే ఈ వయసులో ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడం కూడా ముఖ్యమే. వ్యాయామం, వాకింగ్ వంటివి చేస్తుండాలి. వీటి వల్ల ఒత్తిడి, బరువు తగ్గుతాయి అని గుర్తు పెట్టుకోండి.

## చద్ది చపాతీలు తింటున్నారా?



చాలా మంది రాత్రి మిగిలిన ఆహారాన్ని ఉదయం తినడానికి ఇష్టపడరు. కానీ కొందరు మాత్రం కచ్చితంగా తింటారు. మరికొందరు వేస్ట్ చేయడం ఇష్టం లేదని తింటారు.మరి చపాతీలను తింటారా? అవి గట్టిగా అవుతాయి అని.. లేదంటే చద్దివి అని కొందరు తినరు. అయితే, చాలా మంది ఇలా మిగిలిపోయిన చపాతీలు తినేందుకు భయపడుతుంటారు. వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్య తలెత్తే ప్రమాదం ఉంటుందని ఆందోళన చెందుతుంటారు. ఇంతకీ మిగిలిన చపాతీలను మర్నాడు తినడం వల్ల ఏం జరుగుతుందో తెలుసుకోవాలి అని ఉందా? తెలుసుకున్న తర్వాత ఒక్క చపాతీని కూడా పడేయడానికి ఇష్టపడరు. ఓ సారి చూసేయండి.ప్రతి ఒక్కరూ అప్పుడే పాన్ మీద నుంచి తీసిన వేడి వేడి రోటీని తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రి మిగిలిపోయిన పాత రోటీ విషయానికి వస్తే, చాలా మంది ఆకలిని చంపేసుకుంటుంటారు. కానీ, రాత్రి మిగిలిన చపాతీ రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది అంటున్నారు నిపుణులు. అందుకని రాత్రి మిగిలిపోయిన రోటీని మళ్లీ నూనె పోసి వేడిచేయటం కాకుండా అలాగే తినాలని చెబుతున్నారు. మిగిలిపోయిన రోటీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

మీకు మలబద్ధకం సమస్య ఉంటే,ఇలా రాత్రి మిగిలిపోయిన చపాతీ తింటే మంచిది. ఉదయాన్నే రాత్రి మిగిలిన చపాతీలను తినడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు. బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇలాంటి చపాతీలు తినడం వల్ల మీ బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. తాజా రొట్టెతో పోలిస్తే సద్ది రొట్టెలో తక్కువ కేలరీలు ఉన్నాయి. త్వరగా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతుంది. అంతేకాదు.. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. మధుమేహ రోగులకు ఉదయం పాలతో మంచి అల్పాహారంగా పనిచేస్తుంది. కానీ, అందులో పంచదార వేసుకోవద్దని గుర్తుంచుకోవాలి. సద్ది రోటీలను తినడం వల్ల కండరాలను బలోపేతం చేస్తుంది. కొందరు హార్డ్ వర్క్ చేస్తుంటారు. వీరికి కూడా ఈ చద్ది రొట్టెలు మంచి ప్రయోజనం చేకూరుస్తాయట. ముఖ్యంగా గోధుమలతో రోటీని తయారు చేసుకొని తింటే కండరాలు బలంగా తయారవుతాయని, పాలతో కలిపి తినడం వల్ల ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## బాడీని కూల్ చేసే మ్యాంగో లస్సీ..


వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి, ప్రజలు అనేక పానియాలను తాగుతుంటారు. ఇందులో నిమ్మరసం, లస్సీ చాలా సాధారణం. వేసవిలో దీన్ని తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు.ఇది శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. అయితే మీకు ప్రతిసారీ సింపుల్ లస్సీని తాగాలని అనిపించకపోతే,



మీరు మ్యాంగో లస్సీని ప్రయత్నించవచ్చు. ముఖ్యంగా మామిడి పండ్లను ఇష్టపడేవారు. అయితే చాలా మంది మామిడిపండు లస్సీ తాగేందుకు మార్కెట్‌కి వెళ్తుంటారు. అయితే దీన్ని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. మీ పిల్లలు లస్సీ తాగకపోతే మామిడిపండు తినడానికి ఇష్టపడతారు. కాబట్టి మీరు మ్యాంగో లస్సీని తయారు చేసి వారికి ఇవ్వవచ్చు. ఇది చాలా రుచిగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి మీకు మామిడి, పెరుగు, చక్కెర, యాలకుల పొడి, పుదీనా ఆకులు అవసరం. ఈ లస్సీ చేయడానికి మామిడికాయ ముక్కలు, చక్కెర, యాలకులు వేసి, పెరుగు, పాలు అన్నీ వేసి మిక్సీ పట్టండి. తరువాత ఐస్ క్యూబ్స్ వేసుకుంటే 5 నిమిషాల్లో మ్యాంగో లస్సీ రెడీ. ఇప్పుడు దానిని గ్లాసులో వేసుకుని కూల్ కూల్ గా తాగేయొచ్చు. పాల ఉత్పత్తులను మామిడిపండులో ఉపయోగించవచ్చు. దీంతో విటమిన్లు, అనేక ఇతర పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుంది. కానీ మీరు ప్రతిరోజూ మామిడికాయ లస్సీని తాగితే, దాని వల్ల కడుపు సంబంధిత సమస్యలు, అనేక ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలు వస్తాయని గుర్తుంచుకోండి.

## వాపింగ్ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది?

ఈ మధ్యకాలంలో సిగరెట్ కంటే ఈ-సిగరెట్, వ్యాపింగ్ పట్ల యువతలో ఆసక్తి పెరిగింది. చాలా మంది ప్రజలు సిగరెట్‌లకు మంచి ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు. ధూమపానం కంటే ఇది తక్కువ హానిని కలిగిస్తుందని వారు అంటున్నారు. ఇది ధూమపానం కంటే తక్కువ హానిని కలిగిస్తుంది అనేది చాలా వరకు నిజం అయినప్పటికీ, ఇది చాలా తీవ్రమైన నష్టాలను కూడా కలిగి ఉంది. వాస్తవానికి అనేక రసాయనాలను వాపింగ్‌లో ఉపయోగిస్తారు. వాటిని వేడి చేసినప్పుడు అవి చాలా విషపూరితంగా మారి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ వేప్‌లను వేడి చేసినప్పుడు, విషపూరిత రసాయనాలు వేగంగా లీక్ అవుతాయని, ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని ఒక పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధనలో, 180 వేప్ రుచులు చేర్చారు. వీటిని వాపింగ్ కోసం ఉపయోగిస్తారు. వాపింగ్‌లో ద్రవ రుచిని అధిక ఉష్ణోగ్రతల వద్ద వేడి చేసినప్పుడు, పీల్చే ఏరోసోల్ ఏర్పడుతుంది. ఇందులో చాలా రకాల రసాయనాలు వాడతారు. వీటిలో గ్లిజరిన్, ప్రొపైలిన్ గ్లైకాల్, నికోటిన్,



ఫ్లేవర్డ్ రసాయనాలు ఉన్నాయి. ఈ రుచులే కాకుండా, స్ట్రాబెర్రీ, పుచ్చకాయ, బ్లూబెర్రీ వంటి అనేక పండ్ల రుచిగల వేప్‌లు కూడా బాగా ప్రాచుర్యం పొందాయి. కానీ వేడిచేసినప్పుడు ఇది ఆరోగ్యానికి గొప్ప హాని కలిగించే ప్రమాదకరమైన రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని కారణంగా దీర్ఘకాలిక అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. సాధారణ సిగరెట్లతో పోలిస్తే ఈ-సిగరెట్‌లలో అనేక రసాయనాలు వాడుతున్నారని, వాటి నుంచి ఆవిరి బయటకు వస్తుందని, అయితే ఈ-సిగరెట్‌లలో కూడా రసాయనాలు ఉన్నాయని, ఇవి అనేక హానిని కలిగిస్తాయని సీనియర్ కార్డియాలజిస్ట్ చెబుతున్నారు. నేటి యువత చల్లగా కనిపించాలని హాబీగా ఈ-సిగరెట్ తాగుతున్నారు. కానీ క్రమంగా దానికి అలవాటు పడ్డారు. దీని వల్ల దుష్పరిణామాలు దెబ్బతింటాయి. రసాయనాలు, దాని నిరంతర ఉపయోగం కారణంగా, ఒక వ్యక్తి ధూమపానం నుంచి తనను తాను ఆపుకోలేకపోవటం వలన సాధారణ ధూమపానానికి అలవాటు పడతాడు. ఇ-సిగరెట్ నుండి సాధారణ సిగరెట్‌కి మారడం వారికి సులభం అవుతుంది.

# రైతులను మోసం చేసి అధికారం చేపట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

## మాట తప్పిన సీఎం ,అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేసిన ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్

**జోగులాంబ గద్వాల, మే 16 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా వివిధ మండలాల్లో భాగంగా గద్వాల మండలంలోని రైతుల నిరసన కార్యక్రమానికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు తహాసిల్దర్ ని కలిసిన వడ్లకు 500 బోనస్ ఇచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేయాలని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వడ్లకు 500 బోనస్ ఇస్తా అని మాట చెప్పి ఈ ఇప్పుడు సన్న వడ్లను మాత్రమే పండించిన రైతులకి 500 రూపాయలు బోనస్ ఇస్తామని మాట చెప్పడం రైతులకు అన్యాయం చేయడమేనని రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పందిస్తారని తెలిసి కూడా సన్నని వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం రైతుల పట్ల ఉన్న కపటి ప్రేమను తెలియ జేస్తుందని తెలిపారు. త్వరగా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు గిట్టుబాటు ధరకు రైతుల వద్ద నుండి అన్ని రకాల వడ్లకు బోనస్ ను త్వరగా ఇవ్వాలని లేకపోతే భవిష్యత్తులో తీవ్రంగా ఉద్యమానికి రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి, పూడూర్ చెన్నయ్య, సంఘాల జగదీష్ రెడ్డి, సంఘాల నర్సింహులు, నెమలికంటి సత్యం,పూడూర్ రఘు, మాజీ సర్పంచులు అశోక్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, నర్సింహా రెడ్డి, వాసుదేవుడు, బాలకృష్ణ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, శ్రీనివాసులు,



రంజిత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్ లను సిద్ధం చేయాలి:జిల్లా కలెక్టర్

**నారాయణపేట మే 16 (స్కై న్యూస్)** –నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కొత్త యూనిఫామ్ లను తయారు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ ల తయారీ పై డి ఆర్ డి ఏ, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థుల వివరాలు, వారికి కుట్టించే దుస్తుల (యూనిఫామ్) కొలతలు సిద్ధంగా ఉన్నాయా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వివిధ తరగతులలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బల్క్ క్లాత్ శుక్రవారం వస్తుందని, మండలాల వారీగా ఏపీఎంఓలు ఆ క్లాత్ ను తీసుకుని శనివారం మాస్టర్ ట్రైనర్లతో సైజ్ లను కట్ చేయించి ఆదివారం సాయంత్రంలోపు మహిళా సంఘాలకు అప్పగించాలని ఆదేశించారు. ఈ నెల 20 నుంచి





యూనిఫాంల స్టిచ్చింగ్ (కుట్టే) ప్రక్రియను ప్రారంభించాలన్నారు. రోజూ ఎన్ని జతల యూనిఫామ్ లు కుట్టారనే వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలలో ఎంతమంది మహిళలు టైలర్లు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్లను కుట్టడానికి వారి వద్ద కుట్టు మిషన్లు సిద్ధంగా ఉన్నాయా ? కుట్టడానికి అవసరమైన సామాగ్రి అందుబాటులో పెట్టుకునేలా అధికారులు టైలర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కుట్టు మిషన్లు చెడిపోతే వెంటనే మరమ్మతు చేసేందుకు ఒక మెకానిక్ ను అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓ రాజేశ్వరికి కలెక్టర్ సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోపు విద్యార్థులకు ఇచ్చేందుకు యూనిఫాంలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్థాని

# వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని నిరసన ర్యాలీ తాసిల్దార్ వినతి

### మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి



**దేవరకద్ర మే 16 (స్కై న్యూస్):** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు మేడలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీ గా వెళ్తు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు.మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా రైతు లకు యాసంగి పంటకు మద్దత్తు ధర తో పాటు క్వింటలుకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి, రెండు లక్షల ఋణ మాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఆందోళన చేపడతామని అన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై చర్యలేవి

### అధికారులకు చెప్పిన పట్టించుకోవట్లేదు:బసిరెడ్డి సంతోస్ రెడ్డి బిఎస్పి పార్లమెంట్ ఇంచార్జి





**సీసీ కుంట, మే 16, స్కై న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం లో, అక్రమ ఇసుక దోపిడీ చేస్తున్న పనాయకత్వం అంత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కండ్లకు కట్టినట్లు ఉందని దేవరకద్ర నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జి బసిరెడ్డి సంతోస్ రెడ్డి ఆరోపించారు. ఇసుక మాఫియా అడ్డు అదుపు లేకుండా, ఎవరి ఇస్టారాజ్యాంగ వాళ్ళు ఇసుక దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్ని దినపత్రిక లో వచ్చిన, ట్రాక్టర్ల, టిప్పర్ల తో ఎంత ఇసుక తరలించిన కంటికి కనపడలేదంని ప్రజలు వాపోతున్నారు. ఇసుక తరలించ్చేటప్పుడు పర్మిషన్ ఉందా అని అడిగితే మండలంలో పెద్దనాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు.రెవిన్యూ అధికారులు పర్మిషన్ ఇస్తే, వాహనం వెంట పెట్టుకోవాలి.అంత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కనపడుతుంది.వాగు వెంట ఉండే పంట పొలాల కు తీరని నష్టం జరుగుతుంద ని, బుగర్భ జలాలు ఎండిపోతున్నాయి అని బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగు నీటికి భవిషత్తు లో తప్పని ఇబ్బందులు, అల్లీపూర్, మద్దూర్ గ్రామంలో ఇసుకఅక్రమ రవాణా అధికారుల మరియు, ప్రజ ప్రతినిధుల కనుసన్న లో రోజు పగటి పూట ఎద్దుల బండ్లతో డంపింగ్ రాత్రి వేళలో ట్రాక్టర్ల తో చీకటి వ్యాపారం అధికార ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్య చర్యలు మరి అక్రమ ఇసుక వ్యాపారాన్ని ప్రోత్సహిస్తునట్టేనా....?ఎన్నో సార్లు తహసీల్దార్ కార్యాలయం కు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన కనీసం పట్టించుకోని అధికార వ్యవస్థ సామాన్య ప్రజలు రాత్రి వేళ నిద్రపోకుండా ఇబ్బందులకి గురి చేస్తున్న ట్రాక్టర్ మరియు, ఎద్దుల బండ్ల యజమానులు తక్షణమే ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్ట వలసిందిగా వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటి కైనా అధికారులు మొద్దు నిద్ర విడి అక్రమ ఇసుక ను పూర్తిగా అరికట్టాలని బసిరెడ్డి సంతోష్ రెడ్డి బహుజన సమాజ్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి అన్నారు.

# డెంగ్యూ నివారణకు విస్తృతంగా అవగాహన సమావేశాలు



**నాగర్ కర్నూల్ మే 16 (స్కై న్యూస్)** డెంగ్యూ వాదిని నివారించేందుకు వైద్య సిబ్బంది ప్రజల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ వివరించారు గురువారం డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ కోసం గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు వివరించారు. దోమలు కుట్టకుండా చర్యలు చేపడితేనే డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో ప్రజలు జ్వర లక్షణాలు కలుగుతే వెంటనే టీ హబ్ ద్వారా ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డెంగ్యూ చికిత్సకు అన్ని ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకట దాస్ డాక్టర్ నారాయణస్వామి అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు వైద్య సిబ్బంది కేశవులు నిరంజన్ రమేష్ రెడ్డి కుమార్ కళ్యాణ్ సురేష్ రాజవర్ధన్ రెడ్డి యాదగిరి తోపాటు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ కోరారు గురువారం వికలాంగుల సంక్షేమ శాఖ అధికారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన రాకపోవడం వల్ల వికలాంగుల నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని దాని ప్రభావం జీవనాపదిపై పడిందని అన్నారు. వికలాంగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మంజూరు చేయాలని వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం మంజూరు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగులు వెళ్లడానికి ర్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వికలాంగులకు మంజూరు చేసిన బ్యాటరీ



మోటార్ సైకిల్ బ్యాటరీ వీల్ చైర్స్ ఫోర్జి స్మార్ట్ ఫోన్ లాప్టాప్స్ త్వరగా అందించాలని కోరారు ప్రభుత్వ కళాశాలలో మరియు గురుకుల పాఠశాలలో ప్రత్యేకంగా వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వానకాలం పంటకు జీలుగా, జనుము విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి

### వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా



**చిన్న చింతకుంట మే 16 (స్కై న్యూస్):** ప్రస్తుత వానాకాలం–2024–25 కి సంబంధించిన జీలుగ, జనుము విత్తనాలు మండల కేంద్రంలోని అగ్రో రైతు సేవా కేంద్రం, పి ఏ సి ఎస్ అప్పంపల్లి నందు అందుబాటులో కలవు. రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్సులు సమర్పించి విత్తనాలు తీసుకువెళ్లాలని అన్నారు.ౢజీలుగ బస్తా ధర రూ.1116/– (30 కె జి) ౢజనుమ బస్తా రూ.1448/– (40 కె జి) ఒక బస్తా జీలుగ విత్తనాలు 2.20ఎకరాలకు సరిపోతుంది అని తెలిపారు.

# నెలాఖరులోపు పాఠశాలల్లో ప్రగతి పనులు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్



**నారాయణపేట మె 16( స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆద్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన అభివృద్ధి నిర్మాణ పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... జూన్ 30 లోపు పాఠశాలలో వివిధ నిర్మాణ, అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేస్తే, జూన్ మొదటి వారంలో పాఠశాలలకు రంగులు వేయించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎన్ని నిర్మాణ పనులు మంజూరయ్యాయి? ఎన్ని ప్రారంభించారు? ఇంకా ఎన్ని ప్రారంభించాల్సి ఉందని కలెక్టర్ పంచాయతీరాజ్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభించాల్సి ఉన్న పనులను రెండు రోజుల్లో మొదలుపెట్టి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మరికల్ మండల కేంద్రంలోని పాఠశాలలను పరిశీలించి, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని, వెంటనే ఆయా పాఠశాలల్లో నిర్మాణ పనులను పూర్తి చేయాలని పీఆర్ డిఈఈ ని ఆదేశించారు. అలాగే మద్దూరు, కోస్గి మండలాల్లోనూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేప్పటిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. కేజిబివి పాఠశాలల ప్రహరీల పనులకు ఎస్టిమేట్ తయారు చేసి పనులు ప్రారంభింపజేయాలని చెప్పారు. ఊట్కూరు మండలంలోని కొల్లూరు, పెద్దపొర్ల , మొగ్దూంపూర్ పాఠశాలల్లో ప్రతిపాదించిన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాల?

# 23న మద్దిగట్లలో ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### ఎమ్మెల్యే తల్లిదండ్రులు తూడి వెంకటమ్మ సాయి రెడ్డిల జ్ఞాపకార్థంగా



**పెద్దమందడి, మే 16, స్కై న్యూస్. పెద్దమందడి:**మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో ఈనెల 23న ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తుడి శ్రీనివాస్ రెడ్డి. టోర్నమెంట్ నిర్వాహకులు(స్పాన్సరు) ఎమ్మెల్యే మెగా రెడ్డి సోదరుడు, తుడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తల్లిదండ్రులు తూడి వెంకటమ్మ, సాయిరెడ్డిల జ్ఞాపకార్థం ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని స్పాన్సర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల వారు ఎంట్రీ ఫీజు రూ.2500 చెల్లించి జట్టు పేరు నమోదు చేయించుకోవాలని, ఈనెల 21వ తేదీన డ్రా తీయడం జరుగుతుందని , క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ విజేతకు షీల్డ్ తో పాటు 50 వేల నగదు. రెండవ విజేతకు షీల్డ్ పాటు 30 వేల నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని పీకే టోర్నమెంట్ కు వచ్చే క్రీడాకారులందరికి ఉచితంగా భోజనం సమకూర్చినట్లు తూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# డెంగ్యూ పై అవగాహనా ర్యాలీ పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**పెద్దమందడి, మే 16, స్కై న్యూస్:** పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, ఈరోజు డెంగ్యూ అవగాహన ర్యాలీ వైద్యాధికారి డాక్టర్.వీణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్రామ ప్రజలకు పలు సూచనలు చేయడం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, వాడి పారేసిన ప్లాస్టిక్ డబ్బాలు మరియు మట్టి కుండాలను నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని డ్రై డే ప్రతి శుక్రవారం పాటించాలని, దోమల కుట్టకుండా దోమతెరలు వాడాలని, సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్.వీణ సూపర్వైజర్ ఓం ప్రకాష్, సునీత మరియు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రమాదాలకు గురికాకుండా ప్రయాణికులను గమ్యాస్థానాలకు చేర్చాలి

### మద్యం సేవించి వాహనాలను నడపవద్దు.



**నాగర్ కర్నూల్ మే 16( స్కై న్యూస్)** టి ఎస్ ఆర్ టి సి లో డ్రైవర్లుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరు మద్యపానాన్ని సేవించి వాహనాలు నడపకుండా ప్రమాదాలను తప్పించుకుంటూ సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని డిటిఓ ఎల్సీ బాలు కోరారు గురువారం ఆర్టిసి డిపోలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమానికి డిఎం దేవరాజు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో ప్రమాద రహిత డిపోగా నిలబెట్టాలని కోరారు ప్రతి ప్రయాణికులను గమనించి వాహనాలను నడపాలని కోరారు. మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అదే విధంగా బస్సు ఆపినప్పుడు ఎడమవైపు నిలవాలని వెనకాల వచ్చే వాహనాలకు ఇబ్బంది కలవకుండా ప్రమాదాలు జరగకుండా ఉండాలని కోరారు డిఎం దేవరాజు మాట్లాడుతూ ప్రతినెల 16వ తేదీన డిపోలో క్యాష్ అవార్డు ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి కండక్టర్ డ్రైవర్ టీం డ్రైవర్ బాధ్యత మీద ఉద్యోగం చేస్తూ అత్యధిక ఆదాయం తీసుకురావాలని జీరో ఆక్సిడెంట్ రవాణాలో ప్రథమ స్థానంలో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్యారేజీ ఇంచార్జ్ భాస్కర్ హెడ్ గార్డ్ రామకృష్ణ టి ఐ త్రి బాల్ రెడ్డి ఏడీసీలు శ్రీనివాసులు పరుశరాములు ఖదీర్ బాలస్వామి యాదయ్య ప్రకాష్ ఉద్యోగస్తులు నారాయణ బాలరాజు రవి పరమేష్ శంకర్ తో పాటు అవార్డు గ్రహీతలు కేకే గౌడ్ వాసు రామ్ నాయక్ కవిత వరలక్ష్మి బిఎస్ నారాయణ వివి గౌడ్ బాలేమియా ఎస్పీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

## మాజీ ఎమ్మెల్యేలకు గన్ మెన్లను కేటాయించాలి



**నాగర్ కర్నూల్ మే 16( స్కై న్యూస్)** ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఆయన అండదండలతో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గలలో దాడులకు పాల్పడిన నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని టిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిలు డిమాండ్ చేశారు గురువారం డిజిపి రవి గుప్తకు కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అచ్చంపేటలో కౌన్సిలర్ నిర్మల బాలరాజు ఇంటిపై కాంగ్రెస్ గుండాలు మారినాయిగాలతో దాడి చేసి హత్యాయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని నిందితులను ఇప్పటికి అరెస్టు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు అచ్చంపేట నియోజకవర్గంలో గుండాల ప్రవర్తిస్తూ వరుస దారులకు పాల్పడుతున్నారని పోలింగ్ రోజున కూడా వంగూరు మండలంలో దాడి చేసిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామాలలో అధికార పార్టీ గుండాలు విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతూ నయి మోటార్ల తిరుగుతున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధీనంలో ఆశ్రమం పొందుతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు బీరం హర్షవర్ధన్ రెడ్డిలకు భద్రత కల్పించాలని కొల్లాపూర్ నియోజక వర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు దాడులు జరుగుతున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని నాగర్ కర్నూలు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్వగ్రామం తూడుకుర్తిలో కూడా దాడులు జరిగిన ఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# బీడీ కార్మికుల చర్చలు ఈనెల 27కు వాయిదా



**దేవరకద్ర చిన్నచింతకుంట మే 16 (స్కై న్యూస్):** బీడీ కార్మికుల కనీస వేతనం పెంచాలని గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సింధు హోటల్ బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యలతో బీడీ కార్మిక సంఘాల నాయకులతో చర్చలు నిర్వహిచడం జరిగింది. ఈ చర్చలో పిఎఫ్ 4 రూపాయలు వేయి బీడీలకు 16రూపాయలు పెంచుతామణి యాజమాన్యం చెప్పడంతో కార్మిక సంఘాలు అంగీకరిచ్చకపోవడంతో బీడీ కూలీ సపరేటుగా తెపంపాలని గట్టిగ కార్మిక సంఘాల నాయకులు చర్చించడంతో యాజమాన్యం మే 27కు వాయిదా వేయడం జరిగింది. ఈ చర్చలో బీడీ ఫ్యాక్టరీ యాజమానూలు సుధాకర్ రెడ్డి, సోహెల్ సెట్, జియాసెట్, వాసిమ్ సెట్, వాజీర్ బాబు, అఖిఫ్ సెట్, తో పాటు కార్మిక సంఘాల నాయకులు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) కే. సూర్యం, జె ఎన్ దేవధానం, కోళ్ల వరంకటన్న, కొండన్న,సామెల్,అరుణ్ కుమార్,సి. వెంకటేష్, సి ఐ టి యు నాయకలు వేణుగోపాల్, మహిమూద్, బుచ్చన్న, టి ఎఫ్ టి యు నాయకులు యాదగిరి, ఖాళీల్, షాంసుందర్, అబ్రహం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి



**తెలకపల్లి మే 16( స్కై న్యూస్):** నిరంతరం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని సింగిల్ విండో డైరెక్టర్ ఉంద్యాల రాజ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రంలో హమాలీల కొరత ఉందని రైతులు చెప్పడంతో వెంటనే వారికి ఫోన్ చేసి రప్పించి రైతుల వద్ద కొనుగోలులో ఎలాంటి ఆలస్యం లేకుండా చేయించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు. అకాల వర్షాలు వస్తే వరి ధాన్యం తడిసిపోయి రైతులు నష్ట పోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు, సిబ్బంది వరి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ నరసింహ, వివో ఏలు పరహాద్ బేగం, రైతులు వీరారెడ్డి, నిరంజన్ రెడ్డి, తిరుపతయ్య, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్**



**జోగులాంబ గద్వాల, మే 16 (స్కైన్యూస్)** : వచ్చే విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా అధికారులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి ఫలితాలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యా శాఖ ప్రణాళిక అంశాలపై గురువారం గద్వాలలోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో నిలవడం సరికాదని, మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణమేంటని విద్యా శాఖ అధికారులను ప్రశ్నించారు. ఇందుకు విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వేదిస్తోందన్నారు. పరీక్షలకు ముందు పదవ తరగతి విద్యార్థులపై పర్యవేక్షణ చేసేందుకు కొంతమంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం జూన్ నెలలోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని, సమస్యలను పరిష్కరించుకుంటు ముందుకెళ్లాలన్నారు. బడి బయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్ శాఖ, బాలల సంరక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి నెల ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉండి చదువుకునే విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, డిసిఈబి సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు హంపయ్య, ఎస్తేరు రాణి, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల వెనుకబాటుకు కారణాలు వెతకాలి

**జోగులాంబ గద్వాల, మే 16 (స్కై న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడడానికి కారణాలు తెలుసుకొని, వచ్చే విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఫలితాలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యాశాఖ ప్రణాళిక అంశాలపై గురువారం గద్వాలలోని ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎస్ఎస్ సి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో నిలవడం సరికాదని, మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వేధిస్తోందన్నారు. పరీక్షలకు ముందు పదవ తరగతి విద్యార్థుల పై పర్యవేక్షణ చేసేందుకు కొంతమంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో జూన్ నెలలోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేక అధికారులుగా నియమించ నున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. బడి బయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్ శాఖ, బాలల సంరక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి నెల ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో ఉండి చదువుకునే విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను



సకాలంలో అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శ్వేత ప్రియదర్శిని, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, డి సి ఈ బి సెక్రటరీ ప్రతాపరెడ్డి, సెక్టోరియల్ అధికారులు హంపయ్య, ఎస్తేరు రాణి, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ గిరి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**అనుముల మే 16 (స్కై న్యూస్):** ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి చనిపోయిన నర్సింగ్ గిరి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం,పాలెం గ్రామ వాస్తవ్యులైన నర్సింగ్ గిరి తండ్రి మల్లయ్య,తల్లి సైదమ్మ 10సంవత్సరాల క్రితం తల్లితండ్రులను కొల్పోయిన నర్సింగ్ గిరి కి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నారు. తల్లి తండ్రి చనిపోయిన తర్వాత గిరి మరియు వాళ్ళ తమ్ముడు తన పెద్దక్క కాట్నం నాగమ్మ దగ్గర జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేదలైన గిరి కళ్ళు గీసుకుంటూ జీవనం



కొనసాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి మరణించడం జరిగింది. చేతికొచ్చిన తమ్ముడు అకస్మాత్తుగా మరణించడంతో తన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు పాండురంగారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పాలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి,గడ్డం సజ్జన్,రామకృష్ణారెడ్డి గ్రామస్తులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు....

# ఓట్ బ్యాంక్ పాలిటిక్స్ కు నేను వ్యతిరేకం

**హైదరాబాద్, మే 16:** దేశ ప్రజలు అందించిన స్ఫూర్తి, ప్రేమ తనలో మరిర ఉత్సాహాన్ని నింపుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు1. పదేళ్లుగా ప్రధానమంత్రిగా అధికారం నిర్వర్తించినా కూడా ఇంకా మీ పాపులారిటీ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి కారణం ఏమనుకుంటున్నారు.? పీఎం మోదీ: ప్రజలు, ఆ పరంధాముడి ఆశీర్వాదం. పాలు ఏవి..నీళ్లు ఏవి అనేది ఆ దేవుడికి తెలుసు మన ప్రజలకు తెలుసు. చెడు ఏంటీ మంచి ఏంటీ అనే విచక్షణా జ్ఞానం ప్రజలకు బాగా ఉంటుంది. మనం ఏం పనులు చేస్తున్నామో వాళ్లు గమనిస్తారు దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. రెండో విషయం నాకు ప్రజలు తప్ప ఎవ్వరూ లేరు. ప్రజా జీవితానికి అంకితమైపోయిన నాలో ప్రజలంతా అందిస్తున్న ఈ ప్రేమ మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.2. మోదీజీ..ఇప్పటికి నాలుగో దశ వరకూ ఎన్నికలు పూర్తైపోయాయి. మీరు దేశంలో ఎక్కడికి వెళ్లినా రోజుకు ఆరుసభల్లో పాల్గొంటున్నారు. సభలు పూర్తయ్యాక రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. మీరు మూడోసారి ఎంపీ అభ్యర్థిగా వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. మీకు ఏమని అనిపిస్తోంది.? 2024 ఎన్నికలు సరికొత్త చరిత్రను సృష్టించనున్నాయా.? మీరు కూడా మూడోసారి ప్రధాని కాబోతున్నారు కదా.?పీఎం మోదీ: నేను ఏబీపీని నమ్ముతాను. మీరు రోజూ వార్తలను విశ్లేషిస్తున్నారు. మీకు సోర్సులుంటాయి. మీకు సమాచారం ఉంటుంది. మీ విశ్లేషణ ఎలాగైతే ఉంటుందో దేశ ప్రజలకు అలాంటి విశ్లేషణే ఉంటుంది. ఈ పదేళ్ల కాలంలో ప్రపంచం ముందు మన దేశం ఔన్నత్యాన్ని చాటి చెప్పాం. పదేళ్ల విలువైన కాలం ఇది. 2014లో అంటే మేం అధికారంలోకి రాకముందు ఈ దేశం మొత్తం నిరాశ నిస్పృహల్లో మునిగిపోయి ఉంది. కానీ ఇప్పుడు చూడండి ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. మనం ఇక్కడితో ఆగిపోయేవాళ్లం కాదు. ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడే వరకూ మన ప్రయాణం ఆగదని ప్రతీ పౌరుడు భావిస్తున్నాడు. 2047 నాటికి వికసిత భారత్ మన లక్ష్యం. ఎవరైనా ఎప్పుడైనా ఊహించారా.? ఓ ఏడో ఎనిమిదో తరగతి చదువుకునే పిల్లాడికి జీ20 సదస్సులు అంటే ఏంటో తెలుస్తుంది తెలుసుకుంటాడని. ఆ విధంగా




మన దేశ నాగరికతను ముందుకు తీసుకెళ్తున్నాం.3. మోదీజీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఆధ్యాత్మిక, ధార్మిక పునరుత్థానం జరిగింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ కారిడార్ నిర్మాణం ఇలాంటివి చేశారు. అందుకేనా మిమ్మల్ని విపక్షాలు నేరుగా ఈ ఒక్క అంశంపైనే మిమ్మల్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మాట్లాడుతున్నాయి.?పీఎం మోదీ: నేను ఓ రాజకీయ నాయకుడిని. ఓ రాజకీయ నాయకుడు ఆధ్యాత్మిక పునరుత్థానం చేయగలగడని నేను ఎప్పుడూ అనుకోను. ఇదంతా వేల సంవత్సరాలుగా మన ఋషులు, మునులు మనకు అందించిన సంపద. అదే ధర్మం ఇప్పటికీ కొనసాగుతూ ఉంది. మధ్యలో కొన్ని వికృత పరిణామాలు మన దేశంలో చోటు చేసుకున్నాయి. వాళ్లొచ్చి మన ఆధ్యాత్మిక శక్తి మీద సంస్కృతి సంప్రదాయాల మీద ఓ ముసుగు పరదా కప్పారు. నేను వచ్చాక జస్ట్ ఆ పరదా తీసేశాను అంతే. ప్రజలు దాన్ని గమనించారు అంతే. రెండోది మనది 140 కోట్ల మంది జనాభా ఉన్న దేశం. ప్రతీ మనిషికి ఓ కోరిక ఉంటుంది. వాళ్ల అమ్మను గంగానదిలో స్నానం కోసం తీసుకువెళ్లాలని.. ఒక్కసారైనా చార్ ధామ్ యాత్ర చేయించాలని ఉంటుంది. ఒకవేళ నాకు ఈ ఆధ్యాత్మిక మార్గంపై అవగాహన లేకపోతే లేదా నేనేదైనా వ్యాపారాత్మక ధోరణిలో ఆలోచనలు చేస్తుంటే.. ఎలా ఉంటుందో ఆలోచించండి. 140 కోట్ల మంది ప్రజలు రేపు ఎక్కడికైనా వెళ్తుంటే అక్కడ వాళ్లకు పరిశుభ్రమైన టాయిలెట్లు అందుబాటులో ఉండాలా వద్దా. ఇంటర్నెట్ సౌకర్యం కావాలా వద్దా రోడ్లు, ట్రాన్స్ పోర్ట్ ఇవన్నీ ఉండాలి కదా. ప్రభుత్వం చేయాల్సిన పనులు ఇవే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతే చేయాల్సింది కానీ వాళ్లు చేయలేదు. అప్పుడు 25 కోట్ల జనాభానే ఉండేవాళ్లు. వాళ్లు ఇప్పటిలా కాశీని అభివృద్ధి చేసి ఉంటే దాని మీద ఆధారపడిన ఎకానమీ పెరిగేది. వాళ్ల జీవితాలు మారిపోయేవి కానీ చేయలేదు. ఈ రోజు చూడండి అయోధ్య ఎకానమీ ఎలా పెరిగిందో. బద్రీనాథ్, కేదార్ నాథ్, ఉత్తరాఖండ్ వాళ్ల జీవితాలన్నీ ఆధ్యాత్మికతతోనే ముడిపడిపోయి ఉంటాయి. ఇప్పుడు అలాంటి ఎకానమీ మీద మనసు పెట్టాను. మీరు ఈ విషయాన్ని ఆ దృష్టి నుంచే చూడాలి.4. కానీ మీ మీద ప్రతిపక్షాలు మాట్లాడున్నది వేరే కదా.? మీరు మూడోసారి అధికారంలోకి వస్తే పార్లమెంటు ఉండదని.. రాజ్యాంగం మిగలదని. .రిజర్వేషన్లు రద్దు చేస్తారని ప్రచారాలు చేస్తున్నారు కదా.. వాటి మీద ఏం మాట్లాడతారు.?పీఎం మోదీ: నేను 23 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా ఉన్నాను. ఈ అబద్ధాలు ప్రచారం చేసే బ్యాచ్ అంతా నేను తీసుకున్న ఏ నిర్ణయంపైనైనా సరే ఒక క్లారిటీకి రాలేకపోయారు. నేను తప్పు చేస్తున్నానని కోర్టుల నుంచి వచ్చిన ఆదేశాలు కూడా లేవు. హిందూ ముస్లిం అనే పేర్లను ఓట్ల కోసం వాళ్లు ఎలా వాడుకుంటారో నేను బయటపెట్టాను. వాళ్ల ఓట్ బ్యాంక్ పాలిటిక్స్ ను బహిరంగంగా కడిగిపారేశాను. నేను ఈ దేశాన్ని ముక్కలు కానివ్వను. దేశమంతా ఒక్కటిగానే ఉంటుంది. అలాగే ముందుకు తీసుకెళ్తాను.

## మిత్రపక్షాలు

# మద్దతు తప్పని సరా

బిజెపికి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయా? ఆ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటడం కష్టమా? నాలుగు విడతల్లో పూర్తయిన పోలింగ్లో ఆ పార్టీ వెనుకబడిందా? తక్కువ శాతం ఓట్లు పోలింగ్ కావడం దేనికి సంకేతం? ఇండియన్ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చి నడుస్తోంది. గత ఎన్నికల్లో సూపర్ విక్టరీ సాధించిన భారతీయ జనతా పార్టీకి ఎన్నికల్లో ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. బిజెపి ఒంటరిగా మ్యాజిక్ ఫిగర్ దాటే అవకాశం లేదని.. మిత్రపక్షాల అవసరం తప్పనిసరి అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బిజెపి మాత్రం ఈ ఎన్నికల్లో ఒంటరిగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి 400 సీట్లు దక్కించుకోవాలన్న ఆలోచనలో ఉంది. కానీ అది అంత ఈజీ కాదని తెలుస్తోంది.దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నాలుగు విడతల్లో పోలింగ్ పూర్తయింది. జూన్ 1 తో ఏడో దశ పోలింగ్ ముగియనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. కనీసం 400 లోక్సభ స్థానాలను లక్ష్యంగా పెట్టుకొని బిజెపి ఎన్నికల్లో గట్టిగానే శ్రమించింది. అయితే సొంతంగా మ్యాజిక్ ఫిగర్ దాటి అవకాశం లేదని తెలియడంతో కమలనాథుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. ఇప్పటివరకు జరిగిన నాలుగు దశల పోలింగ్ లో తక్కువ కూలింగ్ శాతం నమోదయింది. ఇది అధికార పార్టీలో కలవరానికి కారణమవుతోంది. ఏప్రిల్ 19న జరిగిన తొలి దశ పోలింగ్ ను.. గత ఎన్నికలతో పోల్చుకుంటే నాలుగు శాతం ఓటింగ్ తక్కువగా నమోదయింది. అదే నెల 26న జరిగిన రెండో విడత పోలింగ్లో మూడు శాతం తక్కువగానే పోలింగ్ నమోదయింది. మూడో దశలో 1.2%, నాలుగో దశలో 2.3 శాతం ఓటింగ్ తక్కువగా నమోదు అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీంతో మోదీ గ్రాఫ్ పడిపోయిందన్న సంకేతాలు రావడం బీజేపీకి లోటు.ప్రస్తుతం బిజెపి కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడానికి గొప్పగా చెప్పుకుంటుంది. దేశవ్యాప్తంగా దానినే ప్రచారాస్త్రంగా మార్చుకుంది. కానీ కాశ్మీర్లో బిజెపి పోటీ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాశ్మీర్ లోక్సభ ఎన్నికల బరిలో ఏ ఒక్క బీజేపీ అభ్యర్థి కూడా లేకపోవడం రికార్డ్. కాశ్మీర్లో మూడు లోక్సభ స్థానాలు ఉన్నాయి. ఒక్కచోట కూడా బిజెపి పోటీలో పెట్టలేదు. బిజెపి గ్రాఫ్ పడిపోవడం వల్లే అక్కడ పోటీ చేయడం లేదన్న ప్రచారం ఉంది. అయితే కాశ్మీర్ విషయం పక్కన పెడితే.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు కనీసం 272 సీట్లు రావాలి.. కానీ విజయం ముంగిట బిజెపి నిలిచిపోతుందని%% అప్పుడు స్నేహితుల మద్దతు కీలకమవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ విశ్లేషణలతో కాషాయ దళంలో కలవరం రేగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న నియోజకవర్గం వారణాసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగానే కాదు, భూమ్మీద వేల ఏళ్లుగా మనుగడలో ఉన్న చారిత్రక నగరంగానూ వారణాసి ప్రసిద్ధిగాంచింది. 2014లో మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్లోని వడోదర లోక్సభ నియోజకవర్గంతో పాటు వ్యూహాత్మకంగా వారణాసిలోనూ పోటీ చేశారు. ఈ చర్య ఉత్తర్ప్రదేశ్లో అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడింది. 2019లో మరోసారి పోటీ చేసి గెలుపొందగా, ఇప్పుడు మూడోసారి మోదీ మళ్లీ పోటీ చేస్తున్నారు. జూన్ 1న చివరి విడతలో భాగంగా పోలింగ్ జరుపుకోనున్న ఈ నియోజకవర్గంలో మోదీని మరింత భారీ మెజారిటీతో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. మోదీని ఓడించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జట్టుకట్టిన విపక్షాలు.. ఈ నియోజకవర్గంలోనూ ఐక్య పోరాటం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ను గెలిపించడం కోసం ఆ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్వాదీ కూడా శ్రమిస్తోంది. అజయ్




రాయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్న విషయం గమనార్హం. “అబ్‌కీ బార్ దస్ లాఖ్ పార్” అంటూ మొత్తం 10 లక్షల ఓట్లు దాటి మోదీకి పోలయ్యేలా రాజకీయ నినాదంతో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తద్వారా 7 లక్షలకు పైగా మెజారిటీ సాధించవచ్చన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది. 1991 నుంచి ఈ స్థానంలో బీజేపీయే గెలుపొందుతూ వస్తున్నప్పటికీ 2004లో మాత్రం ఓటమిపాలైంది. మోదీ హయంలో కాశీలో జరిగిన అభివృద్ధి, కాశీ విశ్వనాథ్ కారిడార్ ఏర్పాటు, నగరంలో మౌలిక వసతులు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణతో పాటు నగరంలో ఎక్కడికక్కడ వంతెనల నిర్మాణం గురించి కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఆస్పత్రి, క్రికెట్ స్టేడియం, నగరంలో అమలు చేస్తున్న పరిశుభ్రత వంటివి కూడా కలిసొచ్చే అంశాలు. కొన్ని దశాబ్దాలుగా ఈ నగరాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ యాత్రికులు నగరంలో చోటుచేసుకుంటున్న మార్పులు, జరుగుతున్న అభివృద్ధి, పెరిగిన మౌలిక వసతులను ప్రత్యక్షంగా గమనిస్తున్నారు.మిగతా మూడు విడతల పోలింగ్ లోనైనా రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైతే.. బిజెపి గట్టెక్కినట్టే.

# వైఫల్యాలు అంగీకరించకుండా అభాండాలా..

**: సీఎంపై హరీశ్‌రావు ఫైర్**
**నిజాలు తెలుసుకొని పాలనపై దృష్టిపెట్టు**
**సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు హితవు**
**విద్యుత్తు ఉద్యోగులపై వ్యాఖ్యలపై ఫైర్**

**హైదరాబాద్, మే 15 :** విద్యుత్తు ఉద్యోగులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. కరెంట్ కోతల విషయంలో సీఎం తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్తు ఉద్యోగుల మీద అభాండాలు వేయటాన్ని తీవ్రంగా ఎండగట్టారు. విద్యుత్తు రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడరాక మద్దెల ఓడు అన్నట్టుగా ఉన్నదని ‘ఎక్స్’ వేదికగా విమర్శించారు. 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్తు సరఫరా చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తు



ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందని, రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయేలా విద్యుత్తు సరఫరా చేయటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలు, విద్యుత్తు ఉద్యోగులపై రేవంత్ నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్తు ఉద్యోగులపై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సీఎంకు లేకపోవటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విద్యుత్తు ఉద్యోగులను నిందించాలనే చిల్లర చేష్టలు మాని, కేసీఆర్ హయాంలో రెప్పపాటు కూడా పోనివిధంగా 24 గంటల విద్యుత్తుపై దృష్టిసారించాలని సీఎంకు సూచించారు. తనలాగే అందరూ కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉండకుండా పాలనపై దృష్టిసారించాలని హితవు పలికారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించండి : కేటీఆర్

**అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు కావాలి**
**మెగా డీఎస్సీని కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసింది**
**జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలే**
**టెట్‌కు ఫీజు లేదని చెప్పి 2వేలు వసూలు**
**కల్లబొల్లిమాటలతో కాంగ్రెస్ మోసం**
**యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్, మే 15 :** ‘ఇప్పుడు కావాల్సింది అధికార స్వరాలు కాదు.. ధికార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి.. విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పోరాడేవాళ్లు కావాలి.. యువకుడు, విద్యావంతుడు, ఉత్సాహవంతుడు ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలి’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్- ఖమ్మం %-% నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలోనూ బీఆర్ఎస్ గెలిచిందని, ఈసారి కూడా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన తీరును ఈ మూడు జిల్లాల్లో ఉన్న 4.70 లక్షల నిరుద్యోగ యువత గుర్తించాలని కోరారు. 21 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని చెప్పిన కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసిందని విమర్శించారు. తాము గతంలో ఇచ్చిన డీఎస్సీ పోస్టులకు మరో ఐదు వేల పోస్టులు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలేదని, టెట్‌కు ఎలాంటి ఫీజులు తీసుకోబోమని చెప్పి ఇప్పుడు ప్రతి విద్యార్థి నుంచి రూ.2వేలు వసూలు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోనే మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందని, ఉద్యోగ,




ఉపాధ్యాయులకు 73 శాతం అత్యధిక పే సేల్ ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రెండు లక్షల ఉద్యోగ నియామకాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను తామే ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారని, ఇప్పటికే ఐదు నెలలు పూర్తయ్యాయని గుర్తుచేశారు. కల్లబొల్లి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ తీరును యువకులు ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రశ్నించాలని, తమ అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారని చెప్పారు.

**రాకేశ్‌రెడ్డి విద్యావంతుడు**

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్, పీజీ చేశారని, అమెరికాలో ఐటీ రంగంలో ఏడేండ్లు పనిచేశారని, ఆయన విద్యావంతుడు, ఉత్సాహవంతుడని కేటీఆర్ చెప్పారు. రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసేదాకా ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలని కోరారు. గతంలో నల్లగొండలో నయీంను చూశామని, ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటేసి శాసనమండలికి పంపితే నయీం లాంటి వ్యక్తిని తయారు చేసిన వారమవుతామని చెప్పారు. ఒక బ్లాక్ మెయిలర్, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని వ్యక్తి, ఎప్పుడు ఎవరిని తిడుతాడో తెలియని వ్యక్తిని ఎన్నుకుంటే ఏం చేస్తాడో అందరికీ తెలిసిందేనని ఎద్దేవా చేశారు

**జిల్లాల వారీగా సమావేశాలు**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై తెలంగాణ భవన్‌లో మొదట మూడు ఉమ్మడి జిల్లాల సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు నామా నాగేశ్వర్‌రావు, మాలోత్ కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తాతా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మరచిపోయిన సీఎం రేవంత్

**అదిలాబాద్:** కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరించి మోసం చేస్తున్నారని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు.ఎన్నికలకు ముందు ప్రతీ సభలో రైతులు పండించిన వరి ధాన్యానికి 500 ల రూపాయల బోనస్ ఇస్తానని ఇప్పుడు సన్న వరి ధాన్యానికి మాత్రమే ప్రభుత్వం బోనస్ ఇస్తామని అనడం సరికాదన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని ఖండిస్తూ గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు బాబు జగ్జీవన్ రామ్ చౌక్ వద్ద రహదారిపై వడ్లను నేలపై వేసి నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం రైతులు దొడ్డు వడ్లను పండిస్తారని,20 శాతం పండిస్తున్న సన్న వడ్లకు 500 ల బోనస్ ఇస్తామని అనడం సరికాదని,అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లిస్తామని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మాటమార్చడం పట్ల మండి పడ్డారు .దొడ్డు వడ్లు పండించిన పంటలకు కూడా 500 ల రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# రైతులను ఆదుకోవాలి

**ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు**

**భైంసా:**నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేతలు ఆర్డీఓ కు వినతిపత్రం అందజేసారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు పండించిన ధాన్యం పై 500 రూపాయల బోనస్, కొనుగోలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎలక్షన్ మీద పెట్టిన దృష్టి రైతుల ధాన్యం మీద కొనుగోలు చేయడం లేదని అకాల వర్షాలతో రాత్రి పగలు అనకుండా కష్టపడి పండించిన పంట వర్షానికి తరిసి ముద్దయిపోతుంది. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి వరి ధాన్యాలు కొనుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీన భారీ ఎత్తున ధర్మాలు రాస్తారు అని అన్నారు

# ఈనెల 20 నుంచి యాదాద్రిలో నరసింహుడి జయంతి ఉత్సవాలు



**యాదాద్రి:**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు నిత్య కళ్యాణాలు నిత్య హెూమాలు శాశ్వత కళ్యాణాలను రద్దు చేస్తున్నారు అధికారులు. ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి వారి అనుబంధ దేవాలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయము లో కూడా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఉదయం సాయంకాలం స్వామివారి అలంకరణ సేవలు ఉంటాయి. జయంతి 21వ తేదీన శ్రీ స్వామివారికి సహస్ర కలసాభిషేకాన్ని నిర్వహించడం జరుగుతుంది

## స్ట్రాంగ్ రూం ల వద్ద

# పటిష్ట భద్రత

**ఖమ్మం:**స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన




స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు.

# బేగంపేట ఫ్లై ఓవర్ పై భారీగా ట్రాఫిక్ జామ్

**గన్ తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య**

**నంద్యాల:**శ్రీశైలం పోలీస్టేషన్ లో కానిస్టేబుల్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శివశంకర్ రెడ్డి (46) కానిస్టేబుల్ గా శ్రీశైలం పోలీస్టేషన్ లొ విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గురువారం తెల్లవారుజామున శ్రీశైలం స్టేషనులోని రెస్ట్ రూములొ గన్నుతో తలపై కాల్చుకున్నాడు. కానిస్టేబుల్ శివశంకర్ రెడ్డి స్వస్థలం కర్నూలు వాసిగా పోలీసులు తెలిపారు.



# ఆడవాళ్ల కదలికపై మీకెందుకంత ఆసక్తి?




**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో మాత్రమే గాంధీ కుటుంబసభ్యులు అమేథి, రాయబరేలి నియోజకవర్గాల్లో పర్యటిస్తారంటూ కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాకం గాంధీ వాద్రా ఘాటుగా విమర్శించారు. ఆయన వాదన సత్యదూరమని అన్నారు. మహిళల కార్యకలాపాలపై అమిత్‌షా నిఘా వేయడం ఏమిటని నిలదీశారు. థాయ్‌లాండ్‌లో తాను పర్యటించిన సమాచారాన్ని ఆయన ఎలా సేకరించారని ప్రశ్నించారు. అమిత్ షా గత ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమేథీ, రాయబరేలి నియోజకవర్గాలను గతంలో అక్కడి నుంచి గెలిచిన గాంధీ ఫ్యామిలీ నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఆ నియోజకవర్గాల్లో గెలిచిన తర్వాత సోనియాగాంధీ, ఆమె కుటుంబం ఎన్నిసార్లు ప్రజలను చూసేందుకు వచ్చారు? అని ప్రశ్నించారు. సోనియాగాంధీకి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, రాహుల్, ప్రియాంక గాంధీ మాటేమిటని నిలదీశారు. గతంలో రాయబరేలి నియోజకవర్గంలో పలు దురదృష్టకర సంఘటనలు జరిగినా గాంధీ కుటుంబసభ్యులు వచ్చిన దాఖలాలు లేవన్నారు.

**తిప్పికొట్టిన ప్రియాంక..**

హెూం మంత్రి ఆరోపణల్లో నిజం ఏమాత్రం లేదని, మహిళల కార్యకలాపాలపై ఆయన నిఘా వేస్తుంటారని ఆరోపించారు. "ముఖ్యంగా మహిళలతో సహా ఎవరు ఏం చేస్తున్నారు? ఎప్పుడు, ఎక్కడ ఉన్నారు? అనే దానిపై ఆయన దృష్టి సారిస్తుంటారు. నేను కొద్ది రోజుల క్రితం నా కుమార్తెను చూసేందుకు థాయ్‌లాండ్ వెళ్లాను. ఎన్నికల మీటింగ్‌లో ఆయన (అమిత్‌షా) ఈ ప్రస్తావన చేశారు. అవును...నేను థాయ్‌లాండ్ వెళ్లాను. అయితే ఈ సమాచారం ఆయనకు ఎవరు ఇచ్చారో చెప్పగలరా? ఆయన దగ్గర సమాచారం ఉన్నప్పుడు అబద్ధాలు చెప్పాల్సిన పనేంటి?" అని ప్రియాంక నిలదీశారు.

**కాంగ్రెస్ చాలా చేసింది..**

కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు పూర్తి చేసినట్టు ప్రియాంక తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గంగా బ్రిడ్జి, ఎయిమ్స్, నిఫ్ట్, ఎఫ్‌డీడీఐ, లక్నో నుంచి రాయబేరిలికి 4 లేన్ రింగ్ రోడ్డు, ఐదు నేషనల్ హైవేలు ఇచ్చిందన్నారు. మోటార్ డ్రైవింగ్ స్కూలు తాము ప్రారంభిస్తే వాళ్లు మూసేశారని చెప్పారు. స్పైస్ పార్క్, ఎయిమ్స్ ప్రారంభిస్తే దానిని కూడా వారు మూసివేయించారని చెప్పారు. 8 ఫ్లైఓవర్లు, కోవిడ్ మహమ్మారి సమయంలో ఎంపీలాడ్స్ ద్వారా సాయం, రైల్వే వాషింగ్ లైన్, రైల్వేస్టేషన్ల మాడిఫికేషన్, 10 రైల్వే అండర్‌పాస్, కేంద్ర నిధులతో రాయబేరి నుంచి డల్‌మవు వరకూ రోడ్డు నిర్మాణం వంటివి తామే చేపట్టామని చెప్పారు. రాబయరేలికి బీజేపీ ఏమి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, రాయబరేలిలో ఎన్నికల ప్రచారానికి ప్రియాంక గాంధీ సారథ్యం వహిస్తున్నారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలిలో పోలింగ్ జరుగనుంది.

# మోదీని సాగనంపడం ఖాయం



**లక్నో:** 'ఇండియా' కూటమి జూన్ 4న కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. ఇంతవరకూ పూర్తయిన నాలుగు విడతల పోలింగ్‌లో విపక్ష కూటమి స్ట్రాంగ్ పొజిషన్‌లో నిలిచిందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని సాగనంపడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు చాలా కీలకమని వ్యాఖ్యానించారు. మల్లికార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లక్నోలో బుధవారంనాడు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. "దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యం లేకపోతే అరాచకత్వం, నియంతృత్వం రాజ్యమేలుతుంది. బీజేపీకి చెందిన బడానేతలు ఎక్కడ పోటీచేసినా అక్కడ విపక్ష నేతలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఒక ఘటన చూశాను. బీజేపీకి చెందిన మహిళా అభ్యర్థిని ఒకరు బురఖాలు తొలగించి మహిళల ఐడెంటిటీని తనిఖీ చేశారు. దీనిని స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడమని అంటారా?" అని ఖర్గే ప్రశ్నించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేద ప్రజలకు ప్రతినెలా 10 కిలోల ఉచిత రేషన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలకు తాము అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఐదు కిలోల రేషన్ ఇస్తున్నామంటూ కొందరు మాట్లాడుతున్నారని, అసలు ఆహార భద్రతా చట్టం తెచ్చిందే తామని గుర్తు చేశారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10 కిలోల రేషన్ ఇవ్వడం ఖాయమన్నారు. కర్ణాటక, తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పారు.

**యూపీలో 79 సీట్లు ఇండియా కూటమికే..**

జూన్ 4వ తేదీతో పత్రికా స్వేచ్ఛకు స్వర్ణయుగం రానుందని, ఇందుకు మీడియాకు అభినందనలు తెలియచేయాలని అనుకుంటున్నానని అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీ ప్రతికూల కథనాలతో తనంత తానుగా ఉచ్చులో చిక్కుకుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 79 సీట్లు గెలుచుకోవడం ఖాయమని, కేవలం ఒక్క సీటులోనే పోటీ ఉందని చెప్పారు.

## రూ.91 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపిన కంగనా రనౌత్

**రూ.62.92 కోట్ల స్థిరాస్తులు, రూ.28.73 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నట్లు వెల్లడి**

**ముంబై, పంజాబ్, మనాలీలో తన ఆస్తులు ఉన్నాయన్న కంగనా**

**సొంతంగా తనకు బీఎండబ్ల్యూ 7 సిరీస్ సహా మూడు లగ్జరీ కార్లు ఉన్నట్లు తెలిపిన కంగనా రనౌత్**



హిమాచల్ ప్రదేశ్ మండి లోక్ సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సినీ నటి కంగనా రనౌత్ తన ఆస్తులను వెల్లడించారు. రూ.91 కోట్ల విలువచేసే ఆస్తులు తన పేరిట ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అఫిడవిట్ వివరాల ప్రకారం, రూ.62.92 కోట్ల స్థిరాస్తులు, రూ.28.73 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నట్లు వెల్లడించారు. తన చేతిలో నగదు రూపంలో రూ.2 లక్షలు ఉన్నట్టు వెల్లడించారు. రూ.1.35 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ఉందని తెలిపారు. ముంబై, పంజాబ్, మనాలీలో తన ఆస్తులు ఉన్నాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4 కోట్ల 12 లక్షల పైచిలుకు ఆదాయం పన్నుగా చెల్లించినట్లు తెలిపారు. సొంతంగా తనకు బీఎండబ్ల్యూ 7 సిరీస్ సహా మూడు లగ్జరీ కార్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద రూ.5 కోట్ల విలువైన 6.70 కిలోల బంగారం ఉందని, రూ.5 లక్షల విలువైన 60 కిలోల వెండి ఉందని, రూ.3 కోట్ల విలువైన 14 క్యారెట్ల డైమండ్స్ ఉన్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీ మద్యం పాలసీ కేసు.. మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో సారి పొడిగించింది. ఈ నెల 30 వరకు కస్టడీని పొడిగించి. నేటితో కస్టడీ ముగియడంతో పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. సిసోడియా ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు. సిసోడియాను ఈడీ అధికారులు వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ మళ్లీ అదే రోజున జరుగనున్నది. ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై ఉన్న అభియోగాలపై వాదనలను కోర్టు వాయిదా వేసింది. చార్జి ఫ్రేమింగ్‌పై విచారణ ప్రారంభించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ 24న జరుపనున్నది. సీబీఐకి సంబంధించిన కేసులో సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని ఈ నె 7న కోర్టు కస్టడీని 15 వరకు కోర్టు పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో అక్రమాలు జరిగాయని సీబీఐ, ఈడీలు.. ఇందులో ప్రధాన కుట్రదారు సీఎం అరవింద్ కేజ్రీవాల్ అని ఈడీ ఆరోపించింది. ఇందులో చాలామంది ఆప్ నేతల ప్రమేయం ఉందని పేర్కొంది. అయితే, ఆరోపణలు నిరాధారమని ఆప్ పార్టీ పేర్కొంది. మద్యం పాలసీ కేసులో గత ఏడాది మార్చి 9న ఈడీ మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేసింది. నాటి నుంచి తీహార్ జైలులోనే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం కీలక హెచ్చరిక!

స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని లోపాలతో ఫోన్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఆయా లోపాలను ఆసరా చేసుకొని హ్యాకర్స్ సులభంగా ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకొని వ్యక్తిగత డేటాను ఆసరా చేసుకొని హ్యాకర్స్ చాలా సులభంగా ఫోన్‌ను కంట్రోల్‌లోకి తీసుకోవచ్చని.. డేటాను తస్కరించే అవకాశం ఉందని చెప్పింది. ఫ్రేమ్‌వర్క్, సిస్టమ్, గూగుల్ ప్లే సిస్టమ్ అప్‌డేట్‌లు, కెర్నల్, కెర్నల్ ఎల్‌టీఎస్, మీడియాటెక్ కాంపోనెంట్‌లు, ఆర్మ్ కాంపోనెంట్‌లు, క్వాల్ కామ్ కాంపోనెంట్‌లతో సహా సిస్టమ్‌లోని వివిధ భాగాలలో లోపాలు ఉన్నాయని పేర్కొంది. దీన్ని అడ్డుకునేందుకు ఇండియన్ స్మార్ట్ ఆండ్రాయిడ్ యూజర్స్‌కి అప్‌డేట్‌ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే మొబైల్‌ని అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలావరకు స్మార్ట్ మొబైల్స్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తోనే పని చేస్తున్నాయని సీఈఆర్టీ- ఇన్ చెప్పింది. ఇప్పటికీ పాత వెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్స్‌లోకి హ్యాకర్స్ సులభంగా ప్రవేశించి.. యూజర్‌కి తెలియకుండానే అందులోని విలువైన సమాచారాన్ని తస్కరిస్తారని పేర్కొంది. ఇవి ఆండ్రాయిడ్ యూజర్ల ప్రైవసీకి ముప్పుగా పరిణమిస్తాయని.. హానికరమైన సాఫ్ట్‌వేర్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసే అవకాశం లేకపోలేదని హెచ్చరించింది. ఆండ్రాయిడ్ 12, ఆండ్రాయిడ్ 12ఎల్, ఆండ్రాయిడ్ 13, ఆండ్రాయిడ్ 14.. వెర్షన్లు వాడుతున్న స్మార్ట్‌ఫోన్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని.. కొత్త వెర్షన్‌తో అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

## 'ఇండియా' కూటమికి బయట నుంచి తాము మద్దతిస్తాం



**కోల్‌కతా:** విపక్ష 'ఇండియా' కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ పశ్చిమబెంగాల్ లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు విషయంలో తమ మద్దతుపై స్పష్టత ఇచ్చారు. హుగ్లీ జిల్లాలోని చిన్‌సురహ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ, బీజేపీ 400 సీట్లు గెలుస్తామని చెబుతున్నప్పటికీ ఈసారి అది జరగదని ప్రజలు చెబుతున్నారని అన్నారు., కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు 'ఇండియా' కూటమికి బయట నుంచి తాము మద్దతిస్తామని తెలిపారు.

**ఈసీపై మండిపాటు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో ఎన్నికల కమిషన్ ఒక కీలుబొమ్మలా పనిచేస్తోందని మమతా బెనర్జీ విమర్శించారు. రెండున్నర నెలల పాటు ఎన్నికల షెడ్యూల్ ఉండటాన్ని తప్పుపడుతూ కాషాయం పార్టీకి అనుకూలంగా ఈసీ వ్యవహరించిందన్నారు. మండుటెండల్లో ప్రజలు పడే కష్టాలు ఎన్నికల అధికారులకు తెలియవా అని ప్రశ్నించారు.

**ఎంసీసీ ఉల్లంఘనకు పాల్పడిన మోదీ**

లోక్‌సభ ఎన్నికలు మధ్యలో ఉండగా ఆయుష్మాన్ భారత్ యోజనను 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్లకు వర్తింపజేసే ఆలోచన ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. ఓవైపు ఎన్నికలు జరుగుతుండగా మోదీ కీలక ప్రకటన ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇది కచ్చితంగా ఆయన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. బెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్ఆర్‌సీ), ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలు చేసే ప్రసక్త లేదని, ఇందుకు తాము కట్టుబడి ఉంటామని బెనర్జీ పునరుద్ఘాటించారు.

## బిజీ బ్రిడ్జిపై నావికా దళ అధికారికి గుండెపోటు : ట్రాఫిక్ కానిస్టేబుల్ చొరవతో నిలిచిన ప్రాణం



నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే బ్రిడ్జిపై నావికా దళ అధికారి గుండెపోటుతో కుప్పకూలగా ట్రాఫిక్ కానిస్టేబుల్ చొరవతో ప్రాణాలు దక్కాయి. ముంబైలోని శాంతాక్రజ్ వెస్ట్ ఏరియాలోని వకోలా బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. నావికా దళ అధికారి ప్రశాంత్ రాయ్ తన సహచరులతో కలిసి పోవై నుంచి వొర్లికి తన కారులో వెళుతుండగా ఛాతీ నొప్పితో కుప్పకూలారు. ఈ క్రమంలో ఆయన సహచరులు సమాచారం అందించడంతో ఆన్‌డ్యూటీ కానిస్టేబుల్ శ్రీకాంత్ నవ్లే కొద్దిసేపు వాహనాలను నిలిపివేసి తన బైక్‌పై వారి కారుకు దారి చూపుతూ కేవలం ఐదు నిమిషాల్లోనే అక్కడికి సమీపంలోని వీఎన్ దేశాయ్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఆ సమయంలో వీఐపీల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం కష్టతరమైందని నవ్లే చెప్పారు. నేవీ అధికారి గుండెపోటుకు గురైన కొద్దినిమిషాలకే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ఆయన ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలో వరుస బాంబు పేలుళ్లు




ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో పరిస్థితిని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా మార్చివేసిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. సోనియా-మన్మోహన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో బాంబు పేలుళ్లు జరిగాయని అమిత్ షా గుర్తుచేశారు. ఉగ్రదాడులు జరిగినా అప్పటి యూపీఏ ప్రభుత్వం దీటుగా బదులివ్వలేదని, తమ ఓటు బ్యాంక్ కోల్పోతామనే భయంతో మౌనంగా ఉందని ఆరోపించారు. తాము ఉగ్రవాదుల పట్ల కఠిన వైఖరితో వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. బిహార్‌లో ఎన్డీయే కూటమి మెరుగైన ఫలితాలు సాధిస్తుందని, గతంలో వచ్చిన ఫలితాలు పునరావృతమవుతాయని అన్నారు. శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ పోటీకి దూరంగా ఉండటంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో బీజేపీ బలంగా లేదని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. తమ పార్టీ బలోపేతమైన అనంతరం ఎన్నికల బరిలో నిలుస్తామని, ఆపై విజయం సాధిస్తామనే విశ్వాసం తనకు సంపూర్ణంగా ఉందని చెప్పారు. 2029 వరకు మోదీయే ప్రధానిగా ఉంటారని స్పష్టం చేశారు. 2029 తర్వాత కూడా మోదీయే తమ నాయకుడిగా ఉంటారన్నారు. బెంగాల్‌లో జరుగుతున్న దౌర్జన్యాలపై హైకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని... వారి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. సందేశ్‌కాళీ ఘటన విషయంలో మమతా బెనర్జీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత ప్రాతిపదికన మహిళలపై బెంగాల్‌లో దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137